Tanjore Saraswati Mahal Series No 13

TALADASAPRANAPRADEEPIKA.

(By POLURI GOVINDAKAVI)

CRITICALLY EDITED WITH INTRODUCTIONS & NOTES.

BY

SRI K VASUDEVA SASTRI, B A,
Pandit for research, Sarasvati Mahal Library, Tanjore

SRI A MAHADEVA SASTRI,
Pandit, Sarasvati Mahal Library, Tanjore.

AND

SRI. V. SUNDARA SARMA, SAHITYA SIROMANI,
Pandit, Sarasvati Mahal Library, Tanjore

PUBLISHED BY

S. GOPALAN, B.A., B L.,

HONORARY SECRETARY, FOR THE ADMINISTRATIVE COMMITTEE

T M S. S M. LIBRARY, TANJORE

1950.

Price Rs. 1—8—0.

PREFACE.

Tanjore has long been and still is the home of the best and purest in Carnatic Music and Bharata Natya. And for this position, it owes a good deal to the well-preserved and valuable manuscripts on Sangita Sastra and Sampradaya of Saraswati Mahal Library. We have in the Library more than three hundred manuscripts in the Sangita and Natya section, and they contain thousands of Kirtanas, Jatis in various Talas, numerous Padams and several tratises on the theory and practice of Music and Dance The number of works that deserve immediate publication will be about 100 and our present series includes three works on music and dance, namely (1) Taladasapranapradeepika, the present work in Telugu, (2) Sangita Darpana of Damodara in Sanskrit and (3) Gita-Govinda with Abhinaya for every word in Sanskrit. With the help of the generous grants of the Government we hope to bring out all the valuable works in the coming years.

The present work "Taladasapranapradeepika" is included in the Telugu section of our Library, apparently because its literary merit is no less than its value as a standard text book on Tala. Considering the paucity of reliable standard works on Talas. the present publication comes none too soon into the field to help the modern students and musicians in acquiring a correct knowledge of our Sampradaya in Music.

Our publication is based on a single manuscript in our Library, as no other copy of it is available in any place Thanks are due to our Telugu Pandits Sri A Mahadeva Sastry and Sri V. Sundara Sarma for the careful way in which they have edited the work with the help of Sri K Vasudeva Sastrigal in understandings the theory of the art.

The timely grants made by the Madras Government have helped us to bring out this and other valuable Publications.

We are specially grateful to our Premier Sri P S Kumaraswami Raja, and our Education Minister Sri K Madhava Menon, for the keen interest they evince in our Library.

Saraswathi Mahal Library,
Tanjore,
7—10—1950.

S. GOPALAN.

Hon: Secretary

GENERAL EDITORS' INTRODUCTION
TO THE
MADRAS GOVERNMENT ORIENTAL SERIES.

The Government of Madras took up for consideration the question of publication of the various manuscripts in different languages on subjects like Philosophy Medicine, and Science etc., early in May 1948. Important manuscript Libraries in the Madras Presidency were requested to send a list of unpublished manuscripts with them for favour of being considered by the Government for publication. The Honorary Secretary of the Tanjore Maharaja Serfoji's Saraswathi Mahal Library, Tanjore, alone complied with this request This list as well as a similar list of unpublished manuscripts in the Government Oriental Manuscripts Library, Madras were carefully examined and a tentative selection of manuscripts suitable for publication was made The Government in their Memorandum No 34913/48—10, Education, dated 4–4–1949 constituted an expert committee with the Curator of the Government Oriental Manuscripts Library, Madras, as the Secretary, for the final selection of manuscripts suitable for printing and for estimating the cost of publications. The following are the members of the Committee.

The name of Personnel of the Committee Constituted for Selecting Manuscripts for Publication.

1. Sri T M Narayanaswami Pillai, M.A., B.L.,
2. ,, R P. Sethu Pillai, B.A., B.L.,
3. ,, C M. Ramachandra Chettiar, B.A., B.L.,
4. ,, R Krishnamoorthy (Kalki).
5. ,, Dr. N Venkataramanayya, M.A., PH.D..
6. ,, M. Ramanuja Rao Naidu, M.A.,
7. ,, V. Prabhakara Sastri.
8. ,, N Venkata Rao.

9 Sri H. Sesha Ayyangar
10 „ Masti Venkatesa Ayyangar
11 „ M Mariappa Bhat, M A, L T,
12 Dr C. Achyuta Menon, B A, PH D.
13. „ C Kunhan Raja M. A, D. PHIL.,
14. „ A. Sankaran, M A. PH D., L. T,
15 Sri P. Rama Sastri
16 „ S K Ramanatha Sastri
17 Dr M Abdul Haq, M A, D. PHIL, (Oxen).
18 Afzul-u-Ulma Hakim Khader Ahamed.
19 Sri P D Joshi
20. „ S Gopalan, B.A, B.L.,
21 „ T. Chandrasekharan, M A. L.T.,

The members of the Committee formed into Sub-Committees for the various languages, Sanskrit, Tamil, Telugu, Kanada, Malayalam, Marathi and Islamic languages They met during the month of May 1949 at Madras and at Tanjore to examine the manuscripts and make a selection The recommendations of the Committee were accepted by the Government in G. O No Mis. 2745 Education dated 31—8—1949 and they decided to call these publications as the "**Madras Government Oriental Series**", and appointed the Curator, Government Oriental Manuscripts Library, Madras-5, as the General Editor of the Publications. The following manuscripts have been taken up for publication during the current year.

"A" From the Government Oriental Manuscripts Library, Madras.

TAMIL.

1. KAPPAL SASTRIAM.
2 ANUBHAVA VAIDYA MURAI.
3 ATTANAKOLAHALAM.
4 UPADESA KANDAM.
5 COLAN PURVA PATAYAM.
6 KONGADESA RAJAKKAL
7 SIVAJNANA DIPAM.
8. SADASIVA RUPAN, with commentary.

TELUGU.

1 SANGITA RATHNAKARAMU
2 AUSHADHA YOGAMULU.
3 VAIDYA NIGHANTU.
4. DHANURVIDYA VILASAMU.
5. YOGA DARSANA VISHAYAMU.
6. KHADGA LAKSHANA SIROMANI

SANSKRIT.

1 VISHANARAYANIYAM.
2. BHARGAVA NADIKA.
3 HARIHARACATURANGAM.
4. BRAHMA SUTRA VRITTI, MITAKSARAM.
5 NYAYASIDDHANTA TATVAMRTAM.

MALAYALAM.

1. GARBHA CHIKITSA.
2. (a) VASTHULAKSHANAM.
(b) SILPASASTRAM.
(c) SILPAVISAYAM.
3 MAHASARAM
4. KANAKKUSARAM
5. KRIYAKRAMAM.

KANADA.

1. LOKOPAKARA
2. RATTAMATA
3. DIKSABODHE.
4 ASVASASTRAM
5. (a) AUSHADHAGALU.
(b) VAIDYA VISHAYA.
6. SANGITA RATNAKARA.
7. SUPASASTRA.

ISLAMIC LANGUAGES.

1. JAMIL-AL-ASHYA.
2. TIBB-E-FARIDI
3. TAHQUIQ-AL-BUHRAN.
4. SHAFINAT-AL-NAJAT

"B" From the Tanjore Maharaja Serfoji's Saraswathi Mahal Library, Tanjore

TAMIL.

1. SARABENDRA VAIDYA MURAI. (DIABATES).
2. do (E N. T)
3. AGASTHYAR
4. KONGANARSARAKKU VAIPPU
5. TIRUCHITRAMBALAKOVAIYYAR with Padavurai
6. KALACHAKRAM
7. TALASAMUDRAM
8. BHARATANATYAM
9. (a) PANDIKELI VILASA NATAKAM.
   (b) PURURAVA CHAKRAVARTHI NATAKAM.
   (c) MADNA SUNDARA VILASA NATAKAM.
   (d) PERCY MACQUEEN'S COLLECTION (in the Madras University Library) of Foiklore
10. RAMAYYAN AMMANAI
11. TAMIL PADALKAL including Pattinathar Venba and Vannankal.

TELUGU

1. KAMANDAKANITISARAMU.
2. TALADASAPRANADIPIKA
3. (a) RAGHUNATHA NAYAKA ABHYUDAYAMU
   (b) RAJAGOPALA VILASAMU.
4. RAMAYANAMU by Katta Varadarajul

MARATHI

1. NATYASASTRA SANGRAHA.
2. (a) BOOK OF KNOWLEDGE VAHI
   (b) FOLK SONGS
   (c) DORA DARUN VENI PADDHATI.
   (d) ASWASA CHATULA DUMNI

3 (a) PRATAPASIMHENDRA VIJAYA PRABANDHA.
(b) SARABENDRA TIRTHAVALI.
(c) LAVANI
4. DEVNDRA KORAVANJI.
5 BHAKTA VILAS.
6 SLOKA BADHA RAMAYANA.

SANSKRIT.

1. ASWASASTRA with Tricolour illustrations
2. RAJAMRIGANKA.
3. CHIKITSAMRITASAGARA.
4. AYURVEDA MAHODADHI.
5. GITAGOVINDA ABHINAYAM.
6. (a) COLA CAMPU.
(b) SAHENDRA VILASA.
7. DHARMAKUTAM SUNDARA KANDA.
8. JATAKA SARA.
9. VISHNUTATVANIRNAYA VYAKHYA.
10. SANGITA DARPANA.
11. BEEJA PALLAVA.

It is hoped that the publication of most of the important manuscripts will be completed within the next four years.

Some of the manuscripts taken up for publication are represented by single copies in the Library and consequently the mistakes that are found in them could not be corrected by comparing with other copies The Editors have, however, tried their best to suggest correct readings. The wrong readings are given in round brackets and correct readings have been suggested in square brackets When different readings are found, they have been given in the foot note or incorporated in the text itself.

The Government of Madras have to be thanked for financing the entire scheme of Publication although there is a drive for economy in all the departments.

My thanks are due to the members of the Expert Committee who spared no pains in selecting the manuscripts for publication I have also to thank the various editors, who are experts, in their own field, for readily consenting to edit the manuectips and see them through the press The various Presses that have co-operated in printing the manuscripts in the best manner possible also deserve my thanks for the patience exhibited by them in carrying out the corrections made in the proofs.

Oriental M. S S. Library, Madras, 1950.

T. Chandrasekharan,
General Editor

INTRODUCTION.

"TALA" can best be translated as "rhythm in English. It controls the movement of a musical piece and adds to its elastic gait. The elements which constitute Tala are ten in number, and they are described as the ten "Pranas" or the ten life-giving elements of a Tala The word Prana is not used in "BHARTA'S Natya Sastra" or "Sangeetaratnakara", although all the ten elements are described there in detail. The word occurs in "Audibharata" a traditional compilation of the essential quotations in Natya and Nartana sastra. There are four recensions of Audibharata in the Saraswathi Mahal Library, each with a Telugu commentary of its own. The word "Prana" occurs also in a work called "Arjuna Bharatam" which is preserved in a fragmentary form in the Saraswati Mahal Library.

The work that is now published is a Telugu treatise on the ten Pranas of Tala and it is called TALADASAPRANAPRADEEPIKA, and the author Poluri Govinda Kavi who is an Andhra has evidently taken his material from the traditional practitioners of Sangeeta and Natya in Andhra Desa, and from the Audibharata which appears to have been well preserved in the Andhra country. It may not be out of place to point out in this connection that all our Arts, Sciences, and Literature had been almost effaced during the foreign invasions of the thirteenth and fourteenth century and we owe it to the Nayaks of Vijianagar that our culture was revived once again. Our cultural revival in the south therefore has been accomplished by the Nayaks who are Andhras, and in the Telugu language, their mother tongue Any one who wanted to get any proficiency in any of the fine-arts till about 100 years ago, had to learn Telugu.

The ten elements which go to make up the concept of Tala are.

(1) Kala or time and its perception.

(2) Kriya or the beats (Sasabda, that is accompanied with sound), and the movements of the hands and fingers, (nissabda or unaccompanied by sound), by which time is measured and divided into rhythmic parts. There are four Sasabda Kriyas and four Nissabda Kriyas

(3) "Marga" or the provincial modes in rhythm. They are four in number.

(4) "Anga" or the several units of time which are combined together to form a particular Tala The standard unit is "Laghu". It was originally concieved as the time taken for pronouncing a short vowel, and hence the name. The next higher unit is a "Guru" which means a long vowel It is twice as long as a "Laghu" The next higher unit is a "Pluta" which means an elongated long vowel. It is thrice as long as a "Laghu" In the lower denominations we have first the "Druta" which is half as long as a Laghu and "Anudruta" which is half a "Druta" The absolute value of a Laghu varies with the provincial modes and other exigencies of musical composition.

(5) "Kalaa" is the mode of creating sub-species of particular varieties of Talas by using multiples of the units (Angas) constituting them. Thus taking the earliest classical Tala called "Chachchatputa" which is constituted by four units, namely, 1 Guru, 1 Guru, 1 Laghu, and 1 Pluta, making up a total duration of eight Laghus, we have sub-species of this Tala called "DWIKALA" and "CHATUSHKALA" Chachchatputa. In

Dwikala, each constituent unit is doubled, so that the Tala now becomes constituted by two Gurus, two Gurus, one Guru and three Gurus, making up a total duration of Sixteen Laghus. The Chatushkala variety is created by doubling the number of units of the Dwikala

(6) "Jaati" is the gait of the rhythm of the particular variety of Tala. The gait is first classified into two main kinds, namely, those with four steps and those with three steps called respectively Chaturasia and Tryasia, and the original Talas consisted only of two, namely the standard Tala of Chaturasra variety called Chachobatputa and that of the Tryasra called Chachaputa. Their constitution in Laghus are 2 2 1 3, and 2 1 1 2 respectively. It is seen that in the first Tala we have two compound paces of four steps each, and in the second, two compound paces of three steps each.

This is the sense in which the word Jaati is used in Natya Sastra (Vide Natya Sastra, Benares Edition, chapter 31 vv 10 and 12). The next Jaati which is mentioned is "Misra" (mixed) which is said to be produced by mixing Chaturasra and Tryasra making up seven steps The only other Jaati mentioned by the Natya Sastra is Sankeerna which can be produced by promiscuously adding multiples or fractions of three and four The later authors have named a pace of nine steps as Sankeerna Jaati and given the name of Khanda for a pace of five steps We have thus five Jaatis in modern practice.

The word Jati however is used in modern Practice in Karnatic music, in two senses. In one sense it means the number of Akshara Kaalas in the Laghu, and its multiples constituting a Tala. In this sense the number of

Akshara Kaalas, by some quaint reasoning, is not made to apply to the lower denominations of Laghus, namely, Druta and Anudruta which are always supposed to retain the Chaturasra character, and have only two and one Akshara Kala respectively Thus in Triputa Tala which is consituted by 1 ½ ½, in Chaturasra Jati, the Akshara Kalas are 4 2 2 = 8, in the Tryasra Jati the Akshara Kala must strictly speaking be 3 1½ 1½ = 6, but in practice, they maintain that the Akshara Kalas are 3 2 2 = 7 This anamoly has its own history.

Originally the classical Talas called Marga Talas were five in number namely —

1	Chachchatputa – Chaturasra	– 2	2	1	3		
2	Chaachaputa – Tryasra	– 2	1	1	2		
3.	Shatpitaputraka – Tryasra	– 3	1	2	2	1	3
4	Sampakveshtaka – Tryasra	– 3	2	2	2	3	
5	Udghatta – Tryasra	– 2	2	2			

Many Sankeerna Talas were also allowed as well as the Dwikala, Chatushkala and other multiple varieties of these Talas.

The Sankeerna Talas were given a name and a habitation in mediaeval times and they were listed as 120 Desi Talas But all these Talas both Marga and Desi were practically forgotten during the Dark ages, except seven Talas which were preserved in the species of musical composition called "salagasuda" These seven were Dhruva, Mathya, Rupaka, Jhampa, Adda, Triputa and Eka, but the revived Art of music required more Talas than these seven for its full expansion. The device therefore of creating new sub-species by assigning three, four, five, seven or nine Akshara Kaalas for the Laghu was thought of. The idea worked very well when

aplied to the higher denominations of Laghu. But in the case of Druta and Anudruta the difficulty caused by fractional Akshara Kalas in Tryaśra, Khanda etc, had to be overcome by cutting the Gordian Knot and ruling that Druta and Anudruta will always retain the Chaturasra character in all sub- species Another sense in which the word Jaati is used is for denoting the gait of the musical piece Musicians and players on Mridanga and other Tala Vadyas show their proficiency in Tala by changing the gait of the piece maintaining at the same time the total number of Aksharas of the piece.

(7) "Laya" is the quickness or slowness of the pace of a musical piece. We have thus three kinds of Layas The slowest is Vilamba, the middling pace is Madhya, and the quickest is Druta.

(8) "Yati" is the artistic arrangement of quick and slow paces in musical pieces We have primarily three yatis The first is the Sama or the uniform pace throughout. The Srotogata is the gradually quickening pace and Gopuchchha is that which gradually slows down. These are the only three yatis mentioned in the Natya Sastra and Sangeetaratnakara Later authors speak of a fourth and a fifth, namely, Mridanga Yati and Pipeelika Yati The former has a quick Laya in between slower Layas, the latter has a slow Laya in between quicker Layas

(9) "Graha" is the particular point in the Tala where the muscial piece begins. If the Tala and the musical piece begin simultaneously it is Sama Graha If the Tala begins earlier than the piece, then it is said to have Ateeta Graha If the Tala begins later than the piece, then it has Anagata Graha

(10) "Prastara" is the mode of permuting and combining the units of time (Angas) in different ways to form a particular Tala These permutations and combinations are done in a particular order, so as to avoid the same form of permutation occuring more than once There are short cut methods for ascertaining the possible number of permutations and combinations, for ascertaining the order of a particular combination when the form is given, and the form of a particular combination when the order is given The number of combinations between two fixed limits are also calculated by means of formulas. These short-cuts are severally called Sankhya, Nashta, Uddhishta, Meru and Khanda Meru

This short account of the Ten Pranas of Talas will, it is hoped, help the reader in understanding the text of this publication

There is only one manuscript of this work in our Library and no other elsewhere, and the Telugu Pandits of the Library have spared no pains in getting at the correct text It is hoped that this work will serve as a standard work of reference for the present day Sampradaya of Tala in our music and dance

Saraswathi Mahal Library Tanjore 7—10—50

K VASUDEVA SASTRY,
Joint Editor

— 0 —

తొలి పలుకు

తాళదశప్రాణప్రదీపికయను నీభరతలక్షణగ్రంథమును రచించిన యతఁడు పోలూరి గోవిందకవి. భరతశాస్త్రమందలి తాళాధ్యాయమునకు నిది స్వతంత్రానువాదముగానోపు. ఆంధ్రవాఙ్మయములో నిది యగ్రతాంబూలమందుకొనఁదగిన లక్షణగ్రంథము. ఏతద్గ్రంథారంభముననే తాళంబునకుఁ బ్రయోజనమును బేర్కొనుచు నృత్తగీతవాద్యములవ్యవస్థితగతులై సంచరింపకుండుటకుఁ దాళమత్యంతావశ్యకమని కవి చెప్పియున్నాఁడు. ఆపద్యమీరీతిగనున్నది-

కం॥ "(1) తౌర్యత్రికమత్తేభమ
వార్యస్థితి నడచునెడను వడినంకుశసా
కర్యంబున మర్యాదా
ధుర్యంబుగ దానిఁ జేయుదొ తాళమొగిన్" (చూ. పద్య.
32. ప్ర॥ ఆశ్వా॥

అట్టి తాళంబునకును గొన్ని నియమములుండవలయును గదా! అవియే యీదశప్రాణంబులు వానిని నిరూపించుటయే యీగ్రంథముయొక్క పరమోద్దేశము ఆదశప్రాణంబులేవన; (1) కాలము (2) మార్గము (3) క్రియ (4) అంగము (5) గ్రహము (6) జాతి (7) కళ (8) లయ (9) యతి (10) ప్రస్తారము, అనునవి. (చూ. పద్య. 39 పుట॥ ప్ర॥ ఆశ్వా)

ఆశ్వాసద్వయరూపమగు నీగ్రంథమునఁ బ్రథమాశ్వాసమునందు "కాల"మను మొదటిప్రాణము మొదలు "యతి" యను నవమప్రాణమువఱకు సవిస్తరముగా నిరూపింపఁబడియున్నది. పదియవప్రాణమైన ప్రస్తారముయొక్క వివరణమే ద్వితీయాశ్వాసము

(1) తౌర్యత్రికమన నృత్తగీతవాద్యములు.

లోని విషయము. ప్రథమాశ్వాసముకంటెఁ బెద్దదైన ద్వితీయాశ్వాసమును జదివిన తరువాత నతివివాదగ్రస్తమైన "ప్రస్తార"మను దశమప్రాణమును వివరించుటయే యితని పరమోద్దేశమనియు, ప్రథమాశ్వాసము నద్దానికి భూమికాత్మకమనియుఁ దోచకయుండదు.

కృతికర్త.

ఓబయామాత్యపుత్రుఁడైన పోలూరి గోవిందకవి సదాశివనృపతి ప్రేరేపించగా నీగ్రంధమును భరతము వీరరాఘవయ్యసాహాయ్యమున రచించినట్లు దెలియుచున్నది. భరతశాస్త్రప్రవీణుఁడైన వీరరాఘవయ్యనుగుఱించి యీక్రిందిపద్యములో వర్ణించియున్నాఁడు.

చ॥ "సరసుఁడు లాస్యదర్శనవిశారదశారదతాళలక్షణం
బరసి తదీయలక్షణమునందఱు మెచ్చఁగఁదద్గుణంబుల
బ్బురముగఁ దెల్పువైఖరికిఁ బోల్పఁగ రెండవమేరుధన్వి యీ
భరతమువీరరాఘవయపాటి మహానటమాళి కల్గునే' (చూ. పద్య. 20. (ప్ర॥ ఆశ్వా.)

ఈభరతము వీరరాఘవయ్యయొక్క కాలముగాని యతని నివాసస్థలముఁగాని తెలుసుకొనుటకుఁ దగినయాధారములు దొరకుటలేదు.

గోవిందకవి పావులూరి మల్లనను దనగ్రంథమునందుఁ బేర్కొని మిక్కిలిప్రశంసించి యుండుటచేత నితఁడు మల్లనకుఁ దర్వాతవాఁడనుటకంటె నధికముగానితని కాలమునుగుఱించి చర్చింపఁజాలకున్నాము. ఇతఁడు నన్నయమల్లనలను మాత్రము పేర్కొని యుండుటచేత వారికంటె నర్వాచీనుఁడని చెప్పుటకు వీలగునేకాని అత్యర్వాచీనుఁడని చెప్పుటకుమాత్రముతావులేదు. మల్లననుగుఱించి చెప్పిన పద్యమీవిధముగానున్నది.

"మ॥ గణితాధారము సర్వలోకమరయంగా నందులో బెద్దయుళ్
గణితాధారము నాట్యశాస్త్రమెఱుఁగంగన్ గా వు న న్
మేటిరై
గణితాంభోధిధరించె సత్కృతుల విఖ్యాతంబుగా నెవ్వఁడా
గణకగ్రామణి పావులూరికవి నిక్కంబెంచెదన్ మల్లనన్"
(చూ. పద్య 6 ప్ర॥ ఆశ్వా॥)

కవి యీగ్రంథమును సదాశివభూపతికి నంకితముఁజేసెను. ఈకవియే 'పర్వతనారదచరిత్ర'' మను మఱియొక గ్రంథముఁగూడ రచించి యీసదాశివనృపతికే యంకితమొనర్చినట్లు నీగ్రంథము నందలి యీక్రిందిపద్యమువలనఁ దెలియుచున్నది.

కం॥ 'మునుపును బర్వతనారద
మునినాముల చరితమును సముత్కటఫణితిన్
ఘనకావ్యంబుగ నొనరిచి
తనకిచ్చిన ఘనుఁడవౌఁగదా ప్రముదమునకో' (చూ.పద్య. 16. ప్ర॥ ఆశ్వా.)

కాని "సరస్వతీమహల్'' గ్రంథాలయములో D NO. 180 M. NO. 243 నెంబరుగల "పర్వతనారదోపాఖ్యానము" అనుగ్రంథ మునందు ఉదవినాయకుఁడు తనయన్నయగు సదాశివనృపతి కంకిత ముగా నద్దానిని యొనర్చినట్లున్నది. గోవిందకవి ఈగ్రంథమునందుఁ బర్వతనారదచరిత్రమును రచించి సదాశివునకంకితము చేసినట్లు చెప్పియున్నాఁడు. పరస్పరవిరుద్ధములగు పై విషయములు కృతికర్తృ నిర్ణయమునకుపకరింపకయున్నవి. ఇంచుమించుగా నేకనామమును నేకప్రతిపాద్యవిషయమునుగల సమకాలికకవులకృతమగు రెండు ప్రత్యేకగ్రంథములొకనికే యంకితమీయఁబడుట చిత్రమైయున్నది. ఇది విచార్యము. గోవిందకవి "రాగతాళచింతామణి'' యను మఱి యొకగ్రంథమునుగూడ "కట్టమూరి బుస్సభూపతి'' ప్రేరణచే రామాం కితముగాఁజేసినట్లు దెలియుచున్నది. ఈకట్టమూరి బుస్సభూపతిని

గుఱించి చారిత్రకాధారములు మాకుదొరకలేదు. అందుఁగూడ నీతాళదశప్రాణనిర్ణయము చేయఁబడియున్నది.

(Ragatalachintamani by Poluri Govinda Kavi, No. D. 2564 the descriptive Catalogue of Telugu Manuscripts Vol XII Sangita, Government Oriental Manuscripts Library, Madras)

కృతిభర్త.

ఈతాళదశప్రాణప్రదీపికకుఁ గృతిభర్త సదాశివభూపతి. ఇతని యింటిపేరు చెఱుకూరు, పంటకులములోఁ జన్మించినవాఁడు. ఇతని గుఱించి తెల్పుపద్యము లీగ్రంథమందీరీతినియున్నవి.

సీ॥ సర్వేశ్వరునియందు సంభవించిన నాల్గు
జాతులలోన నిచ్చలముగాఁగఁ
గలియుగంబున మీఱు ఘనశూద్రజాతంబు
ప్రభఁగాంచెనందులోఁ బంటకులము
నాపంటకులములో నతులకీర్తులఁ దాల్చెఁ
జెఱుకూరికులము విస్తీర్ణమగుచు
నామహాకులములో నటబోగద్తకునెక్కెఁ
బెద్దలకును బెద్ద పెద్దవిభుఁడు

గీ॥ సతనియిల్లాలు పెద్దాంబయనఁగఁదనరు
నానృపాలునకానతికతులగుణుఁడు
పావన యచంగ నొక్కభూపాలతిలకుఁ
డుదయమయ్యెను లోకైకవిదితయశుఁడు (చూ.ప. 7 ప్ర॥ ఆ.)

కం॥ అతనికిఁగల్గిరి యేగురు
సుతులతులితభోగభాగ్యసుత్రాములు నం
తతపాతివ్రత్యార్జిత
హితకీర్తికి జివగట్టి యెఱ్ఱాంబికకున్

మ॥ వరుసఁ బెద్దవిభుండు లింగనృపుడున్ వారాశిగంభీరులా
తిరుకామావనినాథకృష్ణవిభులున్ దీనార్థిమందారుఁడం
బరచూడాంఘ్రిసరోజపూజనకళాభవ్యుండు శ్రీ రామలిం
గరమాకాంతుఁడనంగ సంగతసమాఖ్యాభాగులాయేగురున్
(చూ. పద్య. 9 ప్ర॥ ఆశ్వా.)

ఉ॥ వారలలోన ముఖ్యుఁడయి వంశకరుండగు రామలింగభూ
మీరమణాగ్రగణ్యునకమేయగుణాకరరామకాంబకున్
ధీరులుఁగల్గిరేగురు సుధీజనతావినుతాధికప్రథా
ధారులుదారశేఖరులుదాత్తగుణోత్తములుత్తమోత్తముల్.
చూ. పద్య 10॥ ఆశ్వా)

కం॥ శ్రీకర సదాశివాఖ్యమ
హీకాంతుఁడుదవినాయకేంద్రుఁడు ఘనపు
ణ్యాకలితుఁడు పాపాజియు
నాకొమరప రామభద్రులన సత్పుత్రుల్. (చూ. పద్య 11,
ప్ర॥ ఆశ్వా.)

కం॥ ఆయేగురు సత్పుత్రకు
లాయతసత్కీర్తిశాలురర్థిజనప్రి
యేయాంశుపతంసులు భ
ద్రాయుతసంశీలురధికధర్మపరితులున్. (చూ. పద్య 12 ప్ర
ఆశ్వా.)

కం॥ అగ్రజుఁడు వారికెల్ల స
మగ్రయశోధనుఁడు ధర్మమార్గణహృదయో
దగ్రుఁడు సదాశివనృప
తిగ్రామణి యతనినన్నుతింపఁగఁదరమే. (చూ. పద్య 13
ప్ర॥ ఆశ్వా.

కృతిభర్త వంశవృక్షము

- పెద్దవిభుఁడు + పెద్దాంబ
  - పాపన + ఎఱ్ఱాంబిక
    - పెద్దవిభుఁడు
    - లింగనృపుఁడు
    - తిరుకామావనినాధుఁడు
    - కృష్ణవిభుఁడు
    - శ్రీరామలింగరమాకాంతుఁడు + రామకాంబ
      - సదాశివుఁడు *(కృతిభర్త)*
      - ఉదవినాయకుఁడు
      - పాపాజి
      - కోమరప్ప
      - రామభద్రుఁడు

సదాశివభూపతి యేసమయమున నేప్రదేశమును పాలించెనను విషయమును నిర్ణయించుట కాధారములుదొరకలేదు. ఈసరస్వతీ మహల్ గ్రంథాలయములో నెం॥ 261 శ్రీకృష్ణవిలాసమను తాళపత్రిప్రతిలో నీపద్యమున్నది—

ఉ॥ "పాండుగ నాదుసన్నిధికిఁ బోలురివోబనమంత్రిపుత్రు గో
వింతకవీంద్రు మత్సఖుని వేడ్కఁదలిర్పఁగ జేరఁబిల్చి తా
నందముగా నిశింగనిన యాకలఁ జెల్పిన నాలకించి యా
నందము మీర నానుకవినాయకుఁడిట్లనియె మృదూక్తులన్"

ఈ"కృష్ణవిలాస" కావ్యకర్త "వెంకనార్యుఁడు". గోవిందకవియు వెంకనార్యుఁడును సమకాలికులని పైపద్యమువల్ల స్పష్టమగుచున్నది. కాని వెంకనార్యునికాలమునుగూడ నిర్ణయించుటకాధారములు దొరకలేదు. కాన గోవిందకవికాలనిర్ణయముకూడ నసాధ్యమైనది.

శైలి.

లాక్షణికగ్రంథమైనను నసాధారణప్రతిభావంతుఁడైన కవియప్రమత్తుఁడై ప్రతిపాద్యవిషయమును పాఠకులకు నతిసులభముగావించెను పారిభాషికపదజటిలమైనవిషయముల నింతసులభశైలిలో రమ్యములగు పద్యములందిమడ్చి పాఠకులకు విసుగుపుట్టించని యీకవి యాంధ్రసారస్వతమునకు గొప్పసేవఁజేసియున్నాఁడు.

— మాతృక —

తంజాపూరు "సరస్వతీ మహాల్" గ్రంథాలయములోని B.11600 D 719 నెంబరుగల తాళపత్రగ్రంథమీాముద్రిత ప్రతికి మాతృక. అతిప్రాచీనమైన యీాగ్రంథము వ్రాయసగాని దోషము చేతను, కీటదష్టమగుటచేతను, పరిష్కరణమునకుఁ జాలశ్రమనిచ్చి

నది. అయినను అనివార్యపరిస్థితులయందు యోగ్యమైన దిద్దుపాట్లు చేయఁబడి యథామాతృకపాఠములాయాభాగములకడుగున నివ్వఁబడియున్నది

ద్వితీయాశ్వాసమునందు ముఖ్యముగాఁ జేర్కొనఁబడిన దశమప్రాణమగు 'ప్రస్తారము' అతిజటిలముగా నుండుటచేతఁ బాఠకుల సౌకర్యమునుద్దేశించి ముందుగా 'ప్రస్తారక్రమమును దెల్పుపటమును' (Table of Prastharas) చేర్పఁబడియున్నది. సహృదయులు మా యీ యత్నమును బ్రోత్సహింతురని నమ్ముచున్నారము. ముద్రణయందలి లోటుపాట్లను సహృదయులు మన్నింతురుగాక.

"సరస్వతీమహాల్" గ్రంథాలయము, } పరిష్కర్తలు.
తంజావూరు, 1950.

విషయానుక్రమణిక

ప్రథమాశ్వాసము

శ్రీరస్తు.

శుభమస్తు

తాళదశ ప్రాణ ప్రదీపిక.

(అను భరతలక్షణగ్రంథము.)

ప్రథమాశ్వాసము

ఉపోద్ఘాతము.

శా॥ శ్రీవాణీరమణీవిబుద్ధపదరాజీవోత్తమాంగప్రభా
వావిష్కారపరిష్కృతాధరతలోదాయ ... మునా
ర్యావామాంగవిభాసమాను నసమానాంతర్ముఖస్వాంతప
ద్మావాసోత్సవకామి శ్రీయుదవినాథస్వామిఁ ప్రార్థించెదన్.

కం॥ రాముని దశముఖదనుజవి
రాముని సజలాంబుదాభిరాముని సీతా
రాముని వినమితభార్గవ
రాముని జితయాతుధానరామునిఁ గొలుతున్. 2

కం॥ ధాతకు నిఖిలప్రాణివి
ధాతకు నిరుపమఫలప్రదాతకు నిగమా
ధ్యేతకు నమభువనాధి
ష్ఠాతకు సురనేతకిడెద సవినయవినతుల్. 3

కం॥ మదనారిహృదయమోదన
సదనారతదివ్యమహిమసదనుని విఘ్నా
భ్యదనుని మదవద్విరదవ
వదనుని మదనేకవరదు వర్ణనసేతున్ 4

సీ॥ శారదచంద్రికాశారదశారద
రద్యుతిపార శారదను దలఁచి,

వల్మీకభవముఖ్యవరపూర్వగీర్వాణ
భాషాకవులనెల్లఁ బ్రస్తుతించి,
నన్నయప్రముఖాంధ్రసన్నుతప్రాక్తన
కవిరాజరాజుల కవనతులిడి,
యధునాతనామరప్రథితత్రిలింగభా
షావేదిసుకవుల సన్నుతించి,

తే॥ గీ॥ యతులు ప్రాసంబు లెఱుఁగక యతులరీతి
వృత్తులరయక పూర్వకవిప్రబంధ
బంధురోక్తుల కవితలు పసకిటించు
కటికికుకవులఁ బట్టి వాక్కశలఁగొట్టి 5

మ॥ గణితాధారము సర్వలోకమరయంగా నందులోఁ బెద్దయున్
గణితాధారము నాట్యశాస్త్రమెరుగంగన్ గావునన్ మేటియై
గణితాంబోధి ధరించె సత్కృతుల విఖ్యాతంబుగా నెవ్వఁడా
గణకగ్రామణి పావులూరికవి నిక్కంబెంచెదన్ మల్లనన్ 6

వ॥ ఇట్లభీష్టదేవతాభివాదనాచరణంబును సమస్తసుకవిరాజబహూకరణంబును కుకవిజనతానిరాకరణంబును సంఘటించి తానతులితకరుణాసముద్రశ్రీరామభద్రకృపాకటాక్షవిభవానులబ్ధశాశ్వతసారస్వతవిశేషంబున నశేషభాషావేదివేతండాఖండలతండంబులానందపిచండిలంబులై నిజశిరోమండలంబులఁ దాల్చియుపలాలనంబొనరింపనింపువాటించి యొక్క భరతలక్షణగ్రంథంబు బంధురాంధ్రబాషావిశేషవచనరచనాప్రచురంబుగా రచియింపఁదలంచి యుండు నవసరంబున —

సీ॥ సర్వేశ్వరునియందు సంభవించిన నాల్గు
జాతులలోన నిచ్చలముగాఁగఁ,
కలియుగంబున మీరు ఘనశూద్రజాతంబు
ప్రభగాంచెనందులోఁ బంటకులము

నాపంటకులములో నతులకీర్తులఁ బొల్చెఁ
జెరుకూరికులము విస్తీర్ణమగుచు
నామహాకులములో నటఁబొగడ్తకు నెక్కఁ
బెద్దలకును బెద్ద పెద్దవిభుఁడు

గీ॥ నతని యిల్లాలు పెద్దాంబయనఁగ దనరు
నానృపాలునకాసతికతులగుణుఁడు
పాపనయనంగ నొక్క భూపాలతిలకుఁ
డుదయమయ్యెను లోకైకవిదితయశుఁడు. 7

కం॥ అతనికిఁ గల్గిరి యేగురు
సుతులతులితభోగభాగ్యసుత్రాములు నం
తతపాతివ్రత్యార్జిత
హితకీర్తికి జీవగఱ్ఱ యెఱ్ఱాంబికకున్. 8

మ॥ వరుసన్ బెద్దవిభుండు లింగనృపుఁడున్ వారాశిగంభీరులా
తిరుకామావనినాథకృష్ణవిభులున్ దీనార్థిమందారుఁడం
బరచూడాంఘ్రిసరోజపూజనకలాభవ్యుండు శ్రీరామలిం
గరమాకాంతుఁడనంగ సంగతసమాఖ్యాభాగులాయే
గురున్. 9

ఉ॥ వారలలోన ముఖ్యుఁడయి వంశకరుండగు రామలింగభూ
మీరమణాగ్రగణ్యునకమేయగుణాకరరామకాంబకున్
ధీరులుఁగల్గిరేగురు సుధీజనతావినుతాధికప్రభా
ధారులుదారశేఖరులుదాత్తగుణోత్తములుత్తమోత్త
ముల్. 10

కం॥ శ్రీకరసదాశివాఖ్యమ
హీకాంతుండుదవినాయకేంద్రుఁడు ఘనపు
ణ్యాకలితుఁడు పాపాజియు
నా కోమరపరామభద్రులన సత్పుత్రుల్. 11

క॥ ఆయేగురు సత్పుత్రకు
లాయతసత్కీర్తిశాలురర్థిజనప్రా
లేయాంశు వతంసులు భ
ద్రాయతనంశీలురధికధర్మవ్రతులున్ 12

క॥ అగ్రజుఁడు వారికెల్ల న
మగ్రయశోధనుండు ధర్మమార్గణమర్యాదయో
దగ్రుఁడు సదాశివనృప
తిగ్రామణి యతని సన్నుతింపఁగఁదరమే. 13

క॥ అతఁడొక్కనాఁడుసపురో
హితకోవిదసుకవిబంధుహితమంత్రిసుహృ
త్తతిముఖపరిజనవే
ష్టితసభలో నిండుకొలువు సేయుచు నొకచోన్ 14

ఉ॥ సన్నిధినున్న నన్ను విలసత్కరుణార్ద్రకటాక్షవీక్షణా
భ్యున్నతిఁజూచి యిట్లనియెఁబోలురివంశమణీ సుధారసో
ద్యన్నవమాధురీమహిమహారిగభీరలసద్వచోవిహా
రోన్నతసత్కవిత్వవిభవోజ్జ్వల యోబయమంత్రినందనా. 15

క॥ మునుపును బర్వతనారద
మునినాముల చరితమును సముత్కటఫణితిన్
ఘనకావ్యంబుగ నొనరిచి
తనకిచ్చిన ఘనుఁడవౌఁగదా ప్రముదమునన్ 16

క॥ ప్రకటించ [1] నేల నిన్నునే
సకలజ్ఞునిఁ బొగడనేల సద్గురుసవిధా

---

(1) పై కందపద్యము యొక్క మొదటి పాదము మాతృకయందు "ప్రకటించ వేలనిన్నును" అను రీతినియున్నది అర్థ సౌష్ఠవమునను సరించి పై రీతిగ మార్చబడినది.

ధికృతాంధ్రవిధిప్రజ్ఞా
కుకవీకృతపూర్వసుకవి గోవిందకవీ. 17

ఆ॥ వె॥ బహువిధంబులయిన భరతశాస్త్రంబుల
లోన ముఖ్యమును ప్రధానమగుచు
నాదిభరతమునిమహానటప్రోక్తంబు
వెలయుఁ దానియందు విస్తరిలెను. 18

కం॥ తాళదశప్రాణంబులు
బాళినినవి తెనుఁగుఁజేసి ప్రతిపద్యమునన్
వాలాయము మాపేరను
బోలఁగ నంకితముఁ గలుఁగఁ బొంకించఁగదే 19

వ॥ అని యానతిచ్చి ——

చ॥ సరసుఁడు లాస్యదర్శనవిశారదశారదతాళలక్షణం
బరసి తదీయలక్షణమునందటు మెచ్చఁగఁదద్గుణంబుల
బ్బురముగఁ దెల్పు వైఖరికిఁబోల్పఁగ రెండవ మేరుధన్వియా
భరతమువీరరాఘవయపాటి మహానటమాళి కల్గునే. 20

వ॥ ఇట్టి తాళదశప్రాణలక్షణపరీక్షాపాండిత్యవిభవంబునందు ద్వితీయమహానటుండనుంబోలె విలసిల్లు నీమహామహుండే తల్లక్షణపరిజ్ఞానకార్యంబునకు నెయ్యంబున సాహాయ్యంబొనరిరపనే తల్లక్షణంబుఁ దెనింగించి తాళదశప్రాణప్రదీపకమ్మను పేర నొక్క కబ్బంబొనరించి మాకంకితంబు సేయుమనియుచు, నిట్టి మహా కార్యంబునకు నీవే సమర్థుండవు గాని యిచ్చట మరియెవ్వారును నేతత్కార్య సమర్థులు గారని చాల ప్రార్థించి కర్పూరతాంబూలాదినత్కారంబులఁజేత బహూకరించినఁ జేకొని నేనుంబరమానందసంభృతహృదయారవిందుండనగుచుఁ దత్కార్యంబుపక్రమిం

చెద —: షష్ఠ్యంతాలు :—

కం॥ శ్రీకరసద్గుణవితతికిఁ
ప్రాకటవితరణవిహారభవ్యస్థితికిన్
లోకస్తుతవిభవోన్నతి
కాకలితభవపదాంబుజార్చనరతికిన్ 21

కం॥ నాస్త్యంబరగండునకు సు
దుస్త్యజసత్కీర్తివిభవధూర్వహసుప్ర
శస్త్యస్ఫురితవితాన
స్వస్త్యయనదిగంగనాభవనగేహాళికిన్. 22

కం॥ ఇక్షుగ్రామాన్వయకుము
దక్షణడాధ్యక్షునకును దక్షిణబాహా
ధక్షోణీమండలశర
కక్షుద్రక్షపణాహూక్షకౌక్షేయునకున్ 23

కం॥ భరతాదినిఖిలవిద్యా
నిరుపమతత్త్వార్థనిపుణనిరతప్రజ్ఞా
నిరవధికీర్తిమహోన్నతి
వరభరణికి శ్రీసదాశివనృపాగ్రణికిన్ 24

వ॥ అంకితంబుగా నాయొనర్పంబూనిన తాళదశప్రాణ ప్రదీపికయను భరతలక్షణకావ్యంబునకునుపోద్ఘాతప్రకరణంబెట్టి దనిన —

మ॥ వరతౌర్యత్రికలక్షణప్రకటనస్వాభావికప్రక్రియా
భరతంబై భరతవ్రతీంద్రరచనస్ఫారప్రభావోల్లస
ద్భరతాఖ్యాయుతమై సమస్తభువనప్రఖ్యాతమైయొప్పు నీ
శ్వరముఖ్యామరపాత్రమై భరతశాస్త్రంబార్య
చారిత్రమై. 25

కం॥ ఆభరతము బహుభంగుల
శోభిల్లు మహేశ్వరాదిసుమతబహుత్వ
స్వాభావ్యంబున నందు మ
హాభవ్యంబాదిభరతమైశ్వరమగుటన్. 26

వ॥ ఇట్లు మహేశప్రణీతంబైన యాదిభరతంబు నందికేశ్వరాదిభరతంబులకంటె నుత్తమోత్తమంబై విలసిల్లు, నట్టి యాదిభరతప్రకారంబునఁ దాళదశప్రాణలక్షణనిర్ణయంబొనరించెదను. అట్టి తాళంబు తౌర్యత్రికప్రధానంబై చెలంగుచుండు. తౌర్యత్రికంబన్నది నృత్తగీతవాద్యములు మూఁడునుంగూడఁ దన్నామధేయంబునం బ్రవర్తిల్లును. అట్టి నృత్తాదులు మూఁటిలోపలను మొదటిదైన నృత్తంబు (1) శుద్ధతాండవంబనియును, (2) దేశీనటనంబనియును, (3) ప్రేరణ[1]నాట్యంబనియును, (4) ప్రేంఖణనర్తనంబనియును, (5) కుండలినృత్యంబనియును, (6) దండలాస్యంబనియును, (7) బహుచారినృత్తంబనియును, సప్తవిధంబై యొప్పుచుండు. గీతంబన్నది షడ్జమధ్యమాదిసప్తస్వరప్రధానంబై నాటగౌళాదిరాగభేదంబులంజేత బహువిధంబై పెంపుమీరు. వాద్యంబన్నది తతానద్ధసుషిరఘనాదిభేదంబులవలన చతుర్విధంబై శోభిల్లు. తచ్చతుర్విధంబైన వాద్యంబు తత్తదవాంతరభేదంబులవలన మఱియు ననేకవిధంబై రంజిల్లు. ఇట్టి నృత్తగీతవాద్యంబులు మహేశ్వరాది సకలదేవతాజనమనోరంజకంబులై వర్తిల్లునని పల్కుచో మనుష్యాది సకలభువనజనహృదయాహ్లాదకరంబులై తత్తత్సకలలోకాచరణీయంబులగుటకు సందియంబె. అట్టి తౌర్యత్రికంబు సకలదేవతాచరితంబగుటయుఁ గ్రమంబున నేర్పఱించెద. తద్విధం బెట్టిదనిన —

1 సంగీత రత్నాకరము మొదలగు గ్రంథంబులందు "పేరణి" అని యుదహరింప బడియున్నది.

సీ॥ శుద్ధనాట్యముఁ జేసె సోమశేఖరమూర్తి
యగసుత దేశ్యలాస్యంబు సలిపెఁ,
బ్రేరణనృత్యమా వారిజభవుఁడాడె
నావాణి ప్రేంఖణమాచరించెఁ,
గుండలినృత్తంబు గోవిందుఁడొనరించె
దండనర్తనమబ్ధితనయ నెఱపె,
నప్సరోనికురుంబమభ్యాసమొనరించె
బహుళచారినటనమప్రతిమమహిమ,

గీ॥ నిట్లు సప్తవిధంబుల నెసఁగు నాట్య
మెల్ల వేలుపులాదరియింపుతోడ
ననుచు నాడెదు నెడల నీయతులనటన
మఖిలలోకానురంజనమగుట యరుదె. 27

గీ॥ నారదాదులు గేయవిహారులనుట
లోకసిద్ధంబు వాదిత్రలోలమతులు
నందికేశ్వరముఖ్యులనఁగ వినరొ
సకలజనములవారు నిశ్చయముఁగాఁగ. 28

వ॥ ఇట్లు నిఖిలదేవతాయోగ్యంబును సకలలోకానంద కరంబును సకలజనతాజీవనకరంబును రసికరంజనంబునై వెలయు నట్టి తౌర్యత్రికంబునకుఁ బరమప్రధానంబై తన్నిరంతరనియామ కంబై తాళంబు విలసిల్లుచుండు, నట్టి తాళలక్షణంబు సకలజనవేద్యం బగుటంజేసి తత్తాళంబునకు మొదట సస్వర్థనామనిర్ణయంబును తత్స్వరూపనిశ్చయంబును, తదావశ్యకతాప్రకారంబును, తన్మహి మంబును, తద్విజ్ఞానఫలంబును నందఱకుఁ దెలియవలయుఁ గావునఁ గ్రమంబున నివియెల్ల నేర్పఱచెద నదియెట్లెదనిన

కం॥ గోమున "తలప్రతిష్ఠా
యాం" మనుధాతువు ప్రతిష్ఠ యను నర్థంబుగ

నేమమునఁ దెల్పు నందున
శ్రీ మీరుసు "తాళ" పదము సిద్ధంబగుచున్. 29

గీ॥ అట్టి తాళంబునందును దారగతుల
సుప్రతిష్ఠితమగుచు మెచ్చు లుఘటించు
దివ్యతౌర్యత్రికంబు సుధీజనాను
రంజనము నేయుననుట సార్వత్రికంబు 30

వ॥ ఇది తాళశబ్దనిర్ణయంబు, యిఁకఁ దాళస్వరూపంబెట్టి
దనిన —

కం॥ కరతలయుగనంయోగ
స్ఫురితవియోగములయందుఁ బొలుపొందెడు నా
చరకాలమెంతఁగలదో
కరమది తాళంబటంచుఁ గల్పితమయ్యెన్. 31

వ॥ తదీయావశ్యకత్వం బెట్టిదనిన —

కం॥ తౌర్యత్రికమ త్తైభమ
వార్యస్థితి నడచునెడను వడినంకుశసౌ
కర్యంబున మర్యాదా
ధుర్యంబుగఁ దానిఁ జేయదొ తాళమొగిన్. 32

ఆ॥ వె॥ వరుస నృత్తగీతవాద్యదేహంబున
కమరుఁ బ్రాణమగుచు నతులతాళ
మట్టి తాళహీనమైన యామూఁడును
మృతశరీరమని నికృష్టమగును. 33

వ॥ తన్మహిమం బెదనిన —

కం॥ శివరూపమగు "త" కారం
బవల "ల" కారంబు శక్తియాకారమగున్

శివశక్తిసమాయోగ
ప్రవణ ప్రథఁ "దాళ" మహిమ పావనమయ్యెన్. 34

మ॥ శివశక్త్యాత్మకమై పవిత్రతరమై శ్రీభుక్తిముక్త్యర్పణ
ప్రవణంబై శుభదాయమై ఘనదశప్రాణాత్మకంబై జగ
ద్భువనాభ్యంతరసంతతస్ఫురితసభ్యస్ఫారసత్కీర్తియై
భవబీజంబగు తాళముందెలియు నా ప్రాజ్ఞుండె తత్త్వజ్ఞుఁడున్. 35

వ॥ తత్ఫలంబెట్టిదనిన —

కం॥ శ్రుతిజాతివిశారదులై
తతముఖవాద్యప్రచారధన్యులునగు నా
మతిమంతులు నధిగత తా
ళత వెలయుదురతుల మోక్షలక్ష్మీపతులై. 36

వ॥ ఇట్లు శివశక్త్యాత్మకంబై పరమపావనంబై భుక్తిముక్తి కీర్తిప్రదంబై తౌర్యత్రికోజ్జీవనంబై విలసిల్లునట్టి తాళశరీరంబు ప్రాణాపానవ్యానోదానసమాననాగకూర్మకృకరదేవదత్తధనంజయాఖ్య దశప్రాణయుక్తంబై విలసిల్లు భౌతికశరీరంబువోలె కాల మార్గక్రియాంగగ్రహజాతికళలయయతిప్రస్తారంబులనియెడు దశప్రాణంబులంగల్గి వెలుంగు. అట్టి తాళలక్షణపరిజ్ఞానదక్షులుఁ గాని వారికిఁ దౌర్యత్రికవ్యవహారంబునందు సామర్థ్యంబుఘటించదు గావున తల్లక్షణ జ్ఞానంబందఱకు నావశ్యకంబై యుండు. తన్నిరూపణంబు లేక తల్లక్షణజ్ఞానంబు గలుగ నేరదుగాన తన్నిరూపణంబవశ్యకర్తవ్యంబని తలంచి తత్తాళదశప్రాణలక్షణ వివరంబును సప్రపంచంబుగాఁ గ్రమంబునఁ బ్రతిపాదించెద.

ఇది యాజ్ఞవల్క్యస్మృతిలోని
"వీణావాదనతత్త్వజ్ఞః శ్రుతిజాతివిశారదః
తాళజ్ఞశ్చాప్రయాసేన మోక్షమార్గం నిగచ్ఛతి" ॥ అను శ్లోకమున కనువాదము.

—- ఇది యుపోద్ఘాతము :—

కం॥ శ్రీమద్వామననగర
స్వామిపదాంభోజభజనవైభవలబ్ధ
క్షేమాన్విత ఘనసంప
ద్ధామ ఋతాలాప శ్రీసదాశివభూపా. 37

కం॥ తాళదశప్రాణంబులు
ఖాళిని వివరించుపద్యపద్యంబరయన్
లాలితభవదీయాంకిత
కీలితముగఁ జేతుఁ జిత్తగింపుము ప్రేమన్ 38

వ॥ అది యెట్టిది యనిన నొక్కొక్కపదార్థనిశ్చయసమయంబులయందు నొక్కొక్కపదార్థంబునకుఁ గ్రమంబున నుద్దేశలక్షణపరీక్షావిధంబులవశ్యకర్తవ్యంబులగుట సకలశాస్త్రప్రసిద్ధంబులుగావున నీతాళదశప్రాణంబులకునుద్దేశలక్షణాదులను సక్రమంబున నేర్పఱచెద. అందుఁ దదుద్దేశక్రమంబెట్టిదనిన —

గీ॥ కాలమార్గక్రియాంగకగ్రహానుజాతి
కళలు లయయతిప్రస్తారకములనంగ
వెలయుఁ దాళప్రాణములు విలాస
జితమదనరూప శ్రీసదాశివమహీప. 39

గీ॥ నూరు తమ్మిరేకులఁ బెందొంతి నిలిపి
సూదిమొనగ్రుచ్చి యది చించుచోట నెంత
కాలమయ్యెనో యది యగు క్షణమనంగ
సవనగుణశీల శ్రీసదాశివనృపాల. 40

కం॥ అష్టక్షణములు లవమగు
నష్టలవంబులొక కాష్ఠయగునో నాకా

ష్టాష్టకము నిమిషమానిమి
షాష్టకమౌఁ గళ సదాశివావనీరమణా. 41

గీ॥ రహిఁ కళాద్వయమొకచతుర్భాగమయ్యెఁ
దచ్చతుర్భాగములు రెండు తగనను్రదు
తమగుఁ దదనుద్రుతద్వయము ద్రుతంబుఁ
దద్రుతలురెండు లఘువు సదాశివేంద్ర. 42

కం॥ తల్లఘుయుగ్మము గురువగు
వల్లభమగుప్లుతము మూఁడు వరలఘువులటఁ
జెల్లునదీకాలమునటఁ
దల్లజులాడుదురు శ్రీసదాశివరమణా 43

వ॥ మఱియు మార్గ ప్రాణంబనేక విధంబై యుండుఁ దల్లక్షణంబెట్టిదనిన —

కం॥ ఆఱైదు నాల్గు పంద్రెం
డారయ మార్గంబులనిరి యందొకటియేల
త్ర్యూయూథముగాదిక నా
ల్గారయ నొప్పును సదాశివావనీరమణా. 44

కం॥ ఎనిమిది నాలుగు మరి రెం
డును నొక్కటియును సరయ ననుద్రుతముకడఁ
గనబంచిన ఘనమూర్గము
లనువగయూరగు సదాశివావనీరమణా. 45

కం॥ అక్షరకాలముకంటెను
వీక్షింపఁగఁదక్కువయిన విశ్రుతకాలం
బక్షితిగ నవని భరతా
ధ్యక్షులు పలుకుదురు శ్రీసదాశివరమణా. 46

కం॰ అటుఁగాన మొదటిదాల్గా
దిటుఁదెల్పదనైదు నాలుగెట్లననదియుక్
దటుకుననిందుంగననగు
నట నమరిన శ్రీసదాశివావనీరమణా.

గీ॥ పరక భాగంబునారీతి పంచిరేని
సూక్ష్మమార్గంబులారయ్యో సూక్ష్మమరసి
లక్ష్యమునఁజూప నవియెట్లు లాగియగును
శివునకైనను శ్రీసదాశివమహీప. 48

వ॥ అటుఁగాన —

కం॥ క్రమమున మార్గములారిటి
కమరించెద వినుము నామమాదిగఁదత్త
ద్రమణీయలక్షణంబులు
దమితాహితవీర శ్రీసదాశివధీరా. 49

గీ॥ చెలఁగి దక్షిణ వార్తిక చిత్ర చిత్ర
తరములనగు నర్ధచిత్రతరమనంగ
మఱియు నతిచిత్రతమమన మార్గషట్క
మవఘళించును శ్రీసదాశివమహీంద్ర 50

వ॥ దక్షిణమార్గంబెట్టిదనిన —

చం॥ ఎనిమిది నాల్గు రెండును రహినొ్నకడున్నరయున్నద్రుతం
బెనసినకాల మొప్పఁ దుదనించుకఁ దగ్గక నారుమార్గముల్
కనివిభజింప నెంతయగు కాలము నట్టిది కాలమష్టమా
త్రనిరతి యొక్కసత్కళకు దక్షిణమార్గమునన్ సదాశివా. 51

సీ॥ వార్తికమార్గంబు వరచతుర్మాత్రలుఁ
గల్గిన కళతోడఁ గ్రాలుచుండుఁ

గలితద్విమాత్రలుఁ గలిగిన కళతోడ
రహిమీర చిత్రమార్గంబు వెలయు
నొకమాత్ర కళగల్గి యొప్పాలుఁగుల్కను
జిత్రతరంబు విచిత్రముగను
నర్ధచిత్రతరంబు ననియెడుమార్గంబు
నరమాత్ర కళఁగల్గి మారువుమీరు

గీ॥ నట నన్నుద్రుతమాత్రకమైన కళను
మలయు నతిచిత్రతమమను మార్గమరయ
నిట్టి మార్గంబులారును నింపుమిగులుఁ
దాళసంగతి నరయ సదాశివేంద్ర 52

వ॥ క్రియాప్రాణం బెట్లన్న నెఱుంగించెద నాకర్ణింపుము.

గీ॥ మార్గదేశిక్రమంబును మలయు రెండు
విధములను మీరు క్రియలు నవీనకీర్తి
ధవళితాశాంతశాంతనిధానహృదయ
భవనగమహేశ శ్రీసదాశివమహేశ. 53

కం॥ తత్త్వన్నామవిశేషము
లుత్తమమగు లక్షణంబులొగి నేర్పఱుతుఁ
ఉత్తమభరతవిధిజ్ఞా
యుత్తమమతమున సదాశివోర్వీనాథా 54

కం. ఆరెండువిధంబులయం
దాయాధిగనొకటికొకటి యష్టవిధంబై
హారప్రౌఢిమ మీరును
దారతరాచార శ్రీసదాశివధీరా. 55

కం॥ చెన్నొప్పఁగ మార్గక్రియ
లన్నవి విలసిల్లు రెండుమారువులతోన

ట్లన్న నునశబ్దనిశ్శ
బ్దోన్నతియు_క్తిని సదాశివోర్వీనాథా 56

కం॥ ఒక్కటి యొదట నశబ్దము
తక్కిన యారొకటి శబ్దతారహితంబై
చక్కఁగమను దేశిక్రియ
లక్కజముగ శ్రీసదాశివావనీరమణా. 57

కం॥ ఆవాపము నిష్కాృమము
నావిక్షేపముఁ బ్రవేశమనునీనాల్గుక
భావింపఁగ నిశ్శబ్ద
శ్రీ వెలయు సదాశివేంద్ర రాకాచంద్రా. 58

కం॥ ధ్రువశమ్యాతాళనామ
ప్రవణములగు క్రియలు సన్నిపాతక్రియయుక
భవపూజనశీల సశ
బ్దవిలాసములనిరి శ్రీసదాశివధీరా. 59

వ॥ ఇంకఁదన్మార్గనామంబులెఱుఁగించెద

సీ॥ రంజితావాపనిష్కామవిక్షేపప్ర
వేశసధ్రువశమ్యావిదితతాళ,
సన్నిపాతాఖ్యలఁజరగుచు నీయష్ట
క్రియలరయఁగ మార్గక్రియలఁజెందు
ధ్రువకయు సర్పణి తోరంపు కృష్యయుఁ
జారుపద్మినియు విసర్జితయును
దగిన విక్షిప్తాపతాకాపతితలనఁ
దిరమైన యాయెన్మిదియును దేశి

గీ॥ విధము క్రియలని భరతసంవేదితిలకు
లాసతిత్తురు పంటవంశాబ్ధిచంద్ర

శారదచంద్రాభ సత్కీర్తిసాంద్ర నిత్య
శివకరవిహార శ్రీసదాశివమహీశ.

సీ॥ అర్ధేందుహస్తంబునందలి వ్రేళ్లెల్ల
వంచిపట్టినను నావాపమగును,
నాచేతి వ్రేళ్లెల్ల నటవిప్పుచు నధోము
ఖముగాను చాఁచ నిష్క్రామ మగును,
సప్రదక్షిణముగాఁ జాఁచి యాహస్తంబుఁ
జూపి పట్టిన విక్షేపమగును,
వెలికిలగా వేసి వ్రేళ్లధోముఖముగా
విసఁగేలుఁజూపఁ బ్రవేశమగును,

గీ॥ చిటికతోఁగూడఁ గేలు ముంగిటికిఁ జాఁచ
ధ్రువసమాహ్వయసత్క్రియరూఢికెక్కుఁ
గడఁగి వాడుదురదియు సద్గానపరులు
ధర్మసద్గుణసాంద్ర సదాశివేంద్ర.

ఉ॥ వామకరంబుచేత నదవన్ కుడిహస్తము మీఁద శమ్యమా
వామకరంబుమీఁద జడవన్ కుడిహస్తము తాళనామమా
కోమలహస్తయుగ్మకముఁ గూర్చి యొకింతగఁ జూపి మోదినన్
నామము సన్నిపాతమనినందగుఁ దత్క్రియకు సదాశివా. 62

సీ॥ తన వామకరముఁ బతాకహస్తమునఁ ద
కారించినను ధ్రువకాహ్వయంబు
యాహస్త మెడమకు హత్తిన సర్పిణి
యాకేలె కుడికేయ నగును గృష్య,

(1) 'తకారించిన' అను పదము "బటాకవాయిఁచు" యను నర్థమందు బ్రయోగింపఁ బడినది.

యది యథోగతముగా సమరింపఁబడ్డని
పఱఁగనా హస్తంబె బయలుచిమ్మఁ
దగ విసర్జితయగుఁ దత్కరాంగుళులెల్లఁ
జేర్చి మణఁచిన విక్షిప్తయగును

గీ॥ దత్కరమె మీఁదుఁ జూపఁ బతాకయగును
నదియె దిగువకు దిగిచిన సగును బతిత
యిట్లు బదునాఱు తెఱఁగుల నెసఁగుఁ గ్రియలఁ
దాళమునఁ జూపవలయు సదాశివేంద్ర. 63

సీ॥ ఒకసశబ్దంబును నొగిరెండునిశ్శబ్ద
ములు సంఘటిలు ప్లుతమునకునిపుడు
నొక్కసశబ్దంబునొక్కనిశ్శబ్దక్రి
య పొసంగు గురువునకరసిచూడ
లఘువులేయడనున్న లలినాయెడలనెల్లఁ
దనరు సశబ్దముల్ తప్పకుండ,
ద్రుతమనుద్రుతమును దోడుతొనొకచో స
శబ్దనిశ్శబ్దసంశ్రయములగును

గీ॥ సనుచుఁ బంచాంగవినియోగమరయునెడల
నిట్లు క్రియల యిక్కువ రహినెఱుఁగనిపుడు
నేర్వవలయును దన్నామనిరతిఁ దెలిసి
దానవిజితబలీంద్ర సదాశివేంద్ర. 64

కం॥ ఈరీతినెల్ల తాళా
ధారాంగములందుఁ గల్గు తత్తత్క్రియలన్
సారస్థితినిదియదియని
తారెఱుఁగుట దారి శ్రీసదాశివశౌరీ. 65

వ॥ వెండియు సంగప్రాణంబులేర్పరించెద నవధరింపుము —

గీ॥ లలి ననుద్రుతము ద్రుతము లఘువు గురువు
ప్లుతములనంగ సంగముల్ పోపొసంగు
సిద్ధచారిత భరతప్రసిద్ధమగుచుఁ
దాళజాతులకరయ సదాశివేంద్ర. 66

* మ॥ లలితార్ధేందునిభంబనుద్రుతముపొల్పౌఁ దద్ద్రుతంబుజ్జ్వల
ద్వలయంబూర్ధ్వశరాభమాలఘువు దీవ్యద్వక్రచాపాకృతిన్
వెలయున్నాగురువాప్లుతంబు శిఖరస్వీకృద్గురుశ్రీకఁదా
వలమై యొప్పు సదాశివేంద్ర సుకృతవ్యాపారపారంగతా.

వ॥ అంగాధిదైవంబులెవ్వియనిన —

కం॥ హరివిభుఁడనుద్రుతంబున
కరయద్రుతంబునకు శంభుఁడగజ లఘునకున్
గురునకు గౌరీహరులు ప్లు
తరమణులు త్రిమూర్తులగు సదాశివభూపా. 68

ఆ॥వె॥ అర్ధచంద్రమనఁగ నవ్యక్తమనునాసి
కమువిరామమనఁగఁ గలుగునామ
కములనుద్రుతాఖ్యఁగ్రాలునంగంబున
కరయ శ్రీ సదాశివావనీంద్ర. 69

ఆ॥వె॥ అర్ధమాత్రమనఁగ నావ్యోమ మనఁగను
వరుసబిందువనఁగ వలయమనఁగ
ద్రుతము పేళ్లు చెప్పుదురు మహానటులిట్లు
లరయ శ్రీసదాశివావనీంద్ర. 70

అనుద్రుత చిహ్నము ◡, ద్రుతచిహ్నము. O, లఘుచిహ్నము. I , గురువు చిహ్నము ऽ ప్లుతచిహ్నము [?] కొన్నిచోట్ల గురుచిహ్నము 8, ౽, ఈ రెండువిధములుగాను, ప్లుతచిహ్నము ॡ 2 ఈ రెండువిధములుగాను ఇతర గ్రంథములయందుపయోగింపఁబడుచున్నవి.

ఆ॥వె॥ లఘుసమాఖ్యఁజెల్లు లలితాంగకంబున
కగును పేళ్లు హ్రస్వమనఁగ సరళ
మనఁగ మాత్రకంబుననఁగ నిర్వ్యాపక
మనఁగ శ్రీసదాశివావనీంద్ర. 71

ఆ॥వె॥ తగు ద్విమాత్రమనఁగఁ దత్కళావక్రంబు
ననఁగ దీర్ఘమనఁగ యమళమనఁగ
గురుసమాహ్వయంబులరుదుగాఁ జెప్పుదు
రనఘ శ్రీసదాశివావనీంద్ర. 72

ఆ॥వె॥ శ్రీసదాశివేంద్ర చెప్పెదఁ బ్లుతమున
కైన పేళ్లు త్ర్యంగనమఁగ దీప్త
మనఁగఁ దగుఁ ద్రిమాత్రమనఁగ సామోద్భవం
బనఁగఁ బ్లుతమనంగ నమఱియుండు. 73

వ॥ మరియు నాయంగంబులకు హస్తప్రమాణం బెట్టిదనిన

ఆ॥వె॥ తాళవేళయందుఁ దదనుద్రుతానకు
హస్తమెత్తిచఱచునట్టిమట్టు
ద్వ్యంగుళప్రమాణ మంగీకరించిరి
యరయ శ్రీసదాశివావనీంద్ర. 74

కం॥ చతురంగుళప్రమాణము
ద్రుతమునకున్ హస్తమెత్తుదురు భరతజ్ఞుల్
వితతంబగు తాళక్రియ
లతికడుతరి శ్రీ సదాశివావనీరమణా 75

కం॥ [1]జాతుల నేనిటఁ బుట్టిన
యాతతలఘువులకుఁ దత్తదక్షరకాల

---

1. జాతిలక్షణమును ౪౯ వ పద్యమునఁ జూడుఁడు.

ద్యోతితకరప్రమాణ
ఖ్యాతులఁదగు శ్రీసదాశివావనీరమణా. 76

కం॥ తత్తజ్జాతిలఘుద్విగు
ణోత్తరహస్తప్రమాణ మొగిఁద త్తజ్జా
త్యుత్తమగురువులకొప్పును
దత్తాదృక్కీర్తితతి సదాశివనృపతీ. 77

కం॥ ఒగిఁదత్తజ్జాతిలఘు
త్రిగుణితహస్తప్రమాణదీప్తంబగుచుణ్
దగుఁ దత్తజ్జాతిప్లుత
కగణంబు సదాశివేంద్ర ఘనగుణసాంద్రా. 78

వ॥ గ్రహప్రాణం బెట్టిదనిన.

క॥ వెలయునతీతానాగత
ములనమరియును సమవిషమములన గ్రహంబుల్
నలుఁదెఱఁగుల నవితాళం
బులమెలఁగు సదాశివేంద్ర భోగసురేంద్రా. 79

వ॥ తల్లక్షణం బెట్టిదనిన —

కం॥ గీతము వెనుక నితాళము
నాతతగతినడువఁజేసి యటనొకసరిగా
గీతముఁ దాళముఁ దీరిన
నతీతమదియగు సదాశివావనీనాథా. 80

కం॥ తాళము వెనుకను గీతము
నోలిగనడిపించి తుదను నొకటిగఁద్రీరణ
వాలాయమదియనాగత
మాలింపుము శ్రీసదాశివావనీరమణా. 81

కం॥ ఒకసారి గీతతాళము
సకలంకత మొదలుపెట్టి యదియొకసరిగా
సుకరముగ వీర సమమని
ప్రకటింతు సదాశివేంద్ర పార్థివచంద్రా. 82

గీ॥ తాళగీతంబులొకటియైయెత్తుపుకున్కి
లేక తుద మొదళ్ళను విషమైకగతుల
నమరి నడచిన విషమాఖ్యమగుగ్రహంబు
తనరునందురు నలులు సదాశివేంద్ర. 83

కం॥ విషమసమానాగతములు
విషయములగుఁ దాళములకు వేవేలై నన్
విషయంబుగాదతీతము
ధిషణమతి సదాశివేంద్ర దీప్తిదనేంద్ర 84

వ॥ జాతిస్వరూపంబెట్టిదనిన.

కం॥ చతురశ్రత్ర్యశ్రంబులు
సతతోజ్జ్వలమిశ్రఖండసంకీర్ణలనన్
జతఁగూడి తాళజాతులు
తతగతినై దొప్పు శ్రీసదాశివరమణా. 85

కం॥ ఆజాతులైదు భూసుర
రాజవిపణిశూద్రసంకరాహ్వాయములతో
రాజిలుఁగ్రమమునఁదత్త
ద్రాజితభేదమున శ్రీసదాశివనృపతీ. 85

కం॥ చతురక్షరకాలాన్విత
వితతలఘుస్ఫురితమగుచు వెలయుచునుండున్
జతురశ్రజాతి యనిసం
తతమును జెప్పుదురు శ్రీసదాశివనృపతీ. 86

కం॥ లలితషడక్షరకాలా
కలితలఘుస్ఫారమగుచుఁ గ్రాలుచునుండున్
విలసత్త్ర్యిశ్రంబనిపె
ద్ధలుకడుఁ దాఁబల్కుదురు సదాశివభూపా. 87

కం॥ సప్తాక్షరకాలాన్విత
దీప్తలఘుస్ఫురితమగుచుఁ దిరమై వెలుఁగున్
సప్తాశ్వగతినిమిశ్రం
బాప్తావన శ్రీసదాశివావనికమనా 88

కం॥ పంచాక్షరమితకాల
స్వంచితలఘుకలితమగుచు సమ్మతమగుచున్
పెంచును మోదము ఖండం
బెంచన్ విను శ్రీసదాశివేంద్రప్రవరా 89

కం॥ సతతనవాక్షరకాలా
న్వితలఘుసంయుక్తమగుచు విలసిల్లుననా
రతమై సంకీర్ణంబది
రతిదాన సదాశివేంద్ర రాజేంద్రమణీ. 90

కం॥ అక్షరమున నేమన్నను
వీక్షింపననుద్రుతంబు వెలయఁగ నారెం
డక్షరములు ద్రుతమనఁదగు
ఁక్షయముగ శ్రీసదాశివావనీరమణా. 91

కం॥ జాతులకన్నిటికిని వి
ఖ్యాతములై మీరు నాద్రుతానుద్రుతముల్

ఖండజాతిలక్షణమును వివరించు పైపద్యము మాతృకలోనిది కాదు. ఈ ఖండజాతిలక్షణము మాతృకలో నివ్వబడలేదు అట్లివ్వకపోవుట ప్రామాదిక మనితలంచి గ్రంథాంతరసహాయ్యమున నద్దానిని మేముఁగూడ సదాశివాంకితముగానే నిచ్చట చేర్చియున్నారము.

భాతిగ నొక్కవిధాన స
దాతనసత్కీర్తి శ్రీసదాశివమూర్తీ. 92

కం॥ లాలితగురుప్లుతంబుల
కాలంబులు తత్సమస్తఘనజాతిలఘు
శ్రీలంగనుంగొని తెల్పుదు
రాలింపుము శ్రీసదాశివావనీభరణా. 93

కం॥ దానసానుద్రుతస్థితతా
స్థానీయములైనతాళతతులొప్పునహీ
నానుద్రుతముఖపంచాం
గానూనములై సదాశివావనీనాథా. 94

కం॥ ఎసఁగననుద్రుతకంటెను
బొసఁగునెయల్పాంగ మిందుఁబ్లుతకంటెనునిం
పెసలారునెయధికాంగ
ప్రసరణము సదాశివేంద్ర పంటకులేంద్రా. 95

వ॥ కళాప్రాణంబెట్టిదనిన —

కం॥ కళయనమూఁడువిధంబుల
వెలయునునేకకళయన ద్వికళయనంగా
వలనొప్పఁజతుష్కళయన
దళితాహితవీర శ్రీసదాశివధీరా. 96

కం॥ ఏకకళ యథాక్షరమగు
నాకళక్రియతోడ హెచ్చునటు రెట్టించన్
మేకొనిద్వికళయటంచున్
జేకొనిరి సదాశివేంద్ర శ్రీగుణసాంద్రా 97

గీ॥ ద్వికళహెచ్చించి క్రియతోడద్విగుణితంబు
గానొనర్చినయది చతుష్కళయటంద్రు

గీ॥ దొడ్డకొంచెంబులన్నట్టి తొడుసులేక
యంగమెట్టిదైన యాద్యంతమధ్య
సీమలనుఁగల్గి తాళంబు చెలఁగెనేని
తనరు విషమయతియన సదాశివేంద్ర. 110

వ॥ ఇవ్విధంబున నిరూపితంబులైన కాలాదినవవిధప్రాణ లక్షణంబులాకర్ణించి యవలనిరూపణీయంబైన దశమప్రాణంబైన ప్రస్తారంబునకు లక్షణంబెట్టిదనిన, తల్లక్షణశ్రవణకుతూహలాయత్త చిత్తంబునంబొదలుచుఁదన్నిరూపణంబు సవిస్తరంబుగాఁ దేటఁబడ గావించి యెఱింగించుమనుటయు —

ఉ॥ ఉత్కటరత్నకాంచనముఖోజ్జ్వలవాంఛితవస్తుదాతృతా
త్యుత్కలికామహోన్నతిముహూరచితాతి బహూకృతిస్ఫుర
న్నుత్కలనప్రసాదగుణభూషితభాషితశేషభావభాక్స
త్కవిరాజరాజబహుసత్కృతసత్కృతిహారనాయకా. 111

కం॥ అహిరాట్సారభుజార్గళ
నిహితోజ్జ్వలనిశితసుదృఢనిస్త్రింశాగ్ర
ప్రహృతివినిర్దళితాహిత
మహిపపిచండిలపిచండమంగళగండా. 112

స్రగ్విణి॥ తీర్థపాదప్రియాతిస్ఫురత్పాదప
ద్మార్థిభాగ్భవ్యసద్వృత్తరోచిర్భరా
త్యర్థసంపర్కశుద్ధాంతరాసంతతా
భ్యర్థిదారిద్ర్యగాఢాంధకారారుణా. 113

ఇది శ్రీమద్రామభద్రభద్రాయతకరుణాకటాక్షవీక్షణాతిశయసం
లబ్ధసారస్వతవిచిత్ర పోలూరి యోబయామాత్య
పుత్ర సకలసజ్జనవిధేయ గోవిందనామ
ధేయప్రణీతంబైన తాళదశప్రాణ
ప్రదీపికయను మహాభరత
లక్షణకావ్యంబునందు
ప్రథమశ్వాసము.

శ్రీ రా మా ర్ప ణ మ స్తు.

శ్రీరస్తు.

శుభమస్తు

తాళదశప్రాణ ప్రదీపిక.

ద్వితీయాశ్వాసము

కం॥ శ్రీరమణీమృదుచరణాం
భోరుహవిన్యాసగళితభూరిమరందా
సారఘుమంఘుమితామో
దారూఢాగార శ్రీసదాశివధీరా. 1

కం॥ తాళదశప్రాణంబులు
బాళిని వివరించు పద్యపద్యంబరయన్
లాలితభవదీయాంకిత
కీలితముగఁ జేతుఁజిత్తగింపుము ప్రేమన్. 2

వ॥ ఇట్లు కాలాదినవవిధప్రాణంబుల నిరూపించితి. ఇంకఁ బ్రస్తారంబను దశమప్రాణంబు తాళదశప్రాణంబులలోన మిగులశేఖరంబై బహుప్రకారంబులవిలసిల్లు. తల్లక్షణంబు వేర్వేర సవిస్తరంబుగా వివరించెదఁగర్ణరసాయనంబుగా నాకర్ణించి సావధానంబుగాఁ జిత్తంబున నవధరింపుము —

సీ॥ చతురశ్రజాతికిఁ జక్కగా మొదటింట
ద్రుత మొక్కటి యిడి యాద్రుతమునంద
రిండ్లకేకోత్తరవృద్ధిగా హెచ్చించి
తగ మహాత్త్వానకించి తద్దఁగూర్పు
మధికాంగమల్పాంగమనుబుద్ధి నాయంగ
ములకెల్లఁగుడియెడమలను నిలిపి
కాలక్రమంబునఁ గావలసినయంత
యంగకశ్రేణి సమంచితముగఁ

ఆ॥వె॥ దగనసుద్రుతాదితదనుద్రుతైకోత్త
రాతివృద్ధి యితరజాతులకును

దనర సంగవం క్తిఁ దగునట్లువ్రాయంగ
ధర్మసాంద్ర శ్రీ సదాశివేంద్ర. 3

వ॥ సంఖ్యాలక్షణం బెట్టిదనిన —

సీ॥ అంత్యముపాంత్యతుర్యములు షష్ఠంబును
సంఖ్యజేసిన విప్రజాతిసంఖ్య
యంత్యముపాంత్యషడర్కపర్వమ్ములు
సంఖ్యఁగూర్చిన రాజజాతిసంఖ్య,
యనువొంద నంత్యముపాంత్యమునింద్రమూ
ర్ఛనలుఁగూర్చిన వైశ్యజాతిసంఖ్య,
యంత్యముపాంత్యశరావతారతిథులు
జతఁగూర్చినను శూద్రజాతిసంఖ్య,

గీ॥ యించుకంత్యముపాంత్యవిరించిపర్వ
భములు సంఖ్యకు సంకీర్ణకమున నిట్టి
యంగకశ్రేణిసంఖ్యలకు నిత్య
మాశఁగూర్పుము మొదట సదాశివేంద్ర. 4

కం॥ అంగశ్రేణులుమీఁదట
శృంగారంబుగ లిఖించి చెలువుగఁగ్రిందఁ
బొంగుచు సంఖ్యలుఁగూర్చిన
రంగగును సదాశివేంద్ర రాజసురేంద్రా. 5

— ॥ పాతాళసంఖ్య ॥ —

గీ॥ అంత్యమంత్యోపరిగ్రహముపాంత్యమాదిఁ
గాఁగఁదజ్జాతిసంఖ్యప్రకారమునను
సంఖ్యఁగూర్పంగఁ బాతాళసంఖ్య మొదటఁ
జెలఁగు నూర్ధ్వాశ శ్రీసదాశివమహీశ. 6

కం॥ అనయంబంతో ర్ధ్వాశయ
మనువుగఁ బాతాళసంఖ్యక మరింపఁదగుఁ జో
గనిద్రావాయు మీఁదలఘువునే
తనదగు మహదాళ శ్రీసదాశివధీరా.

వ॥ అంగ శ్రేణిసంఖ్యాది ఫలలక్షణం బెట్టిదనిన —

సీ॥ అంగపంక్తుల క్రిందనమరిన సంఖ్యలుఁ
గనియామహత్తుకంగంబులునిలిచి,
ప్రస్తరించిన నెన్ని భవ్యతాళంబులుఁ
గల్గె నటన్న సంఖ్యకుఫలంబు,
ప్రస్తారములుఁ జూచి బ్రాహ్మణకులమైన
ద్రుతలఘుగురువులు ప్లుతములిన్ని

గీ॥ యిన్ని యితరకులమైన నిన్ని ద్రుతలు
యనుద్రుతలు నిన్ని యంచును సమరుచుండు
లఘుగురుప్లుతలిన్ని లీలల మెలంగు
ననుచు నాయూయిజాతిక్రమంబు
చేతఁ బాతాళసంఖ్యరంజితఫలంబుఁ
జెపుము చెరుకూరి సదాశివనృపాల. * 8

— ॥ ఇచ్ఛాపాతాళలక్షణము ॥ —

సీ॥ అశాంత్య మొక్కటి యాదినిలిఖియించి
వెండియంత్య మొకటి వేసిమఱియు,
నాయూయిజాతి సంఖ్యాక్రమంబులసంఖ్యఁ
దగఁ గూర్చ నిష్టపాతాళసంఖ్యఁ

* ఈ సీసపద్యమందు సీసపాదములు మూఁడే కన్పించుచున్నవి గీతిపాదములు మాత్రము ఆఱు కన్పించుచున్నది. గీతిపాదములాఱింటిలోను మొదటి రెండు పాదములు మాతృకలో నీ క్రిందివిధముగాఁ గన్పడుచున్నవి "యిన్నియంచు నితరకులములైన, నిన్నియును ద్రుతనిద్రుతలు"

యున్నిద్రుతాంతము లిన్నిలఘ్వంతము
లిన్నిగుర్వంతము లిన్నిప్లుతము
లున్నయంత్యములంచునురుజాతిసంఖ్యల
విప్రజాతికినెంచి వేఱుజాతి

గీ॥ కతులితానుద్రుతాంతద్రుతాంతలఘుయు
తాంతగుర్వంతరమ్యప్లుతాంత తాళ
చయము లిన్నిన్నియనిపల్కఁ జతురులగుచు
దావిఫలములు తెలియు సదాశివేంద్ర. 9

— ॥ సర్వపాతాళలక్షణము ॥ —

గీ॥ జాతిసంఖ్యాక్రమంబున సకలజాతి
కలితపాతాళసంఖ్యలేకంబుగాఁగ
హెళిఁ జేర్చిన సర్వపాతాళఫలము
లవఘణించును శ్రీసదాశివనృపాల. 10

వ॥ మఱియుఁ దాళప్రస్తారంబు నేయు తెఱంగెఱుంగించెద. ఆప్రస్తారంబు నిజప్రస్తారంబనియును, ఖండప్రస్తారంబనియును రెండు విధంబులై యుండు. అందు మొదటిప్రస్తారంబు నిరూపించి పిమ్మట ఖండప్రస్తారంబు వివరించెద అదియటుండనిమ్ము. ఆ మొదటి నిజప్రస్తారంబన్నది చతురశ్రత్ర్యశ్రాదిపంచజాతిభేదంబులచేత

ఈ సీసపద్యములోని గీతియొక్క మొదటి రెండుపాదములు మాతృకలో దుర్గ్రాహ్యభాగయుక్తమై యీక్రిందిరీతిని గానబడుచున్నది "కతులితాను ద్రుతాంతలఘుయుతాంతగుర్వంతరమ్యప్లుతాంత తాళ" పై సీసపద్యమునందుఁ జతురశ్రజాతికంగంబులైన ద్రుతలఘుగురుప్లుతంబులప్రసక్తిఁ దెచ్చి తదితరజాతికి నంగంబులైన అనుద్రుతద్రుతలఘు గురుప్లుతంబులను నైదింటిని పేర్కొనవలసిన యీగీతిపాదములయందు రెండవయంగమైన "ద్రుతంబును" వదలి యితరాంగములను మాత్రము పేర్కొనుటచే నీయపపాఠమేర్పడినది. వ్రాయసగాని ప్రమాదికముచేఁ గాఁబోలు విలుప్తమైన "ద్రుతాంత" యనుశబ్దమును చేర్చుకొనుటచే పై రీతిగఁ బాఠము సవరింపఁబడినది.

పంచవిధంబై యుండు. మఱియు బ్రాహ్మణక్షత్రియాదిజాతులలోన క్షత్రియాదిజాతులకంటెను బ్రాహ్మణజాతి శ్రేష్ఠంబై నిర్మలంబై యుండుకరణిఁ జతురశ్రాదిజాతులలోను త్ర్యశ్రాదిజాతులకంటెను జతురశ్రజాతి భిన్నలక్షణంబై శేఖరంబై చల్లదనంబునన్వేలయు, క్షత్రియాదిజాతీయజనులకన్నను బ్రాహ్మణజాతీయజనుండు బ్రహ్మచర్యాద్యాశ్రమచతుష్టయంబుచేత గరిష్ఠుండై తనరునట్లు త్ర్యశ్రజాతీయాదిప్రస్తారంబులకంటె భిన్నప్రకారంబై ద్రుతాదిచతురంగసమేతంబై చతురశ్రజాతీయప్రస్తారంబు సుకరంబై విలసిల్లు. చతురశ్రప్రస్తారంబు చతురంగసమేతంబనియును జతురశ్రజాతియందు ద్రుతాదిచతురంగంబులేకాని యితరాంగంబు చేరదనియును బల్కుటకు వ్యవహారసాధనంబెద్దియనినఁ జతురశ్రంబనియెడు విప్రజాతి నామధేయంబే జ్ఞాపకంబై తత్సాధనంబై విలసిల్లు. అది యెట్లన్నఁ జతురశ్రంబన్న చోటనశ్రంబని యంగంబునకు నామధేయంబై యొప్పుఁ గావునఁ జతురంగంబులఁగలది చతురశ్రంబని చతురశ్రజాతికి నామధేయంబయ్యెనని చతురశ్రశబ్దంబునకుఁ జతురంగప్రాధాన్యవ్యవహారద్యోతనసామర్థ్యంబుఁగలదని తెలియవలయు. అదియట్లుండ మఱియు వైశ్యాదిజాతులకంటె క్షత్రియజాతి యుత్తమంబైనకరణిఁ త్ర్యశ్రాదిజాతులలోను మిశ్రాదిజాతులకంటెను త్ర్యశ్రజాతి యధికంబై తనరుచుండు. అట్టి క్షత్రియజాతీపురుషుండు వైశ్యజాతీయాదిపురుషులకంటె నలబ్ధసంపాదనవిపత్తిప్రతీకారపురుషద్రవ్యసంపత్తిదేశకాలవిభాగకార్యసిద్ధులనియెడు పంచాంగంబులచేతఁ బ్రబలుండైనట్లు మిశ్రాదిజాతులప్రస్తారంబులకంటెను త్ర్యశ్రజాతీయప్రస్తారంబు ద్రుతాదిపంచాంగసమేతంబై శేఖరంబై యొప్పు. చతురంగంబులు రాజులకు విహితంబులు కాని యన్యులకెట్లన్నఁ బంచాంగచతురంగంబులలోనఁ బంచాంగంబులు క్షత్రియునకుత్తమకరణంబులై వెలసియుండు, నదియెట్లన్నఁ జతురంగంబులు పంచాంగంబులచేతఁగాని కలుగనేరదను నెపంబునం జేసి చతురంగపంచాంగంబులలోనఁ జతురంగంబు సంగంబై

యప్రధానంబునై పంచాంగంబునంగియై ప్రధానంబునై విలసిల్లు. అదియెట్లన్న నంగంబైన చతురంగంబు బహిరంగంబును నంగియైన పంచాంగంబంతరంగంబై తేజరిల్లుఁగావున "అంతరంగబహిరంగ యోరంతరంగం బలీయః" అను న్యాయవచనంబుగలుగుటంజేసి పంచాంగంబులే రాజులకవశ్యసంగ్రాహ్యంబులై యుత్తమంబులైనట్లు యనుద్రుతాదిపంచాంగకంబులులేక ద్రుతాదిచతురంగంబులు కలుగవుగావునఁ జతురంగంబుకంటె బంచాంగంబులునై యుండునని క్షత్రియజాతికిఁ(1) బంచాంగప్రాధాన్యంబును జతురశ్రజాతికిఁజతురంగప్రాధాన్యంబును సిద్ధంబై యుండు. చతురంగంబులు ద్రుతాదికంబులుగానున్నను ననుద్రుతాదికంబులుగా రావోకోయని శంకింపఁదగదు. అందులకు లోకవ్యవహారంబే సాధనంబని తెలియఁదగు. అదియునుంగాక రాజార్హంబులైన పంచాంగంబులు వైశ్యజాతీయపురుషులకెట్లమరుననిన "యథా రాజా తథా ప్రజాః" అనున్యాయంబుచేత రాజాజ్ఞకులోనైన జనులకందఱికిని రాజకీయాచారంబవశ్యకర్తవ్యంబుగావున సకలజాతిజనులకును సలబ్ధసంపాదనాది రాజపంచాంగంబులవశ్యంబుగావలసియుండునట్లు మిశ్రాదిజాతులు త్ర్యశ్రానురోధంబుగాఁ బ్రవర్తిల్లుటంజేసి తదనుద్రుతాదిపంచాంగంబులు మిశ్రాదిజాతులకును గలిగియుండుఁగావున మిశ్రాదిప్రస్తారంబులును దత్ర్యశ్రానుగుణంబుగాఁబంచాంగప్రధానంబులై యొప్పుచుండు. ఇట్లు చతురంగపంచాంగభేదంబులచేత రెండు విధంబులైన యీనిజప్రస్తారంబు తత్తజ్జాతీయమాత్రాదిభేదంబులవలన బహువిధంబై యుండు. తత్ప్రపంచంబెట్లన్న, ఆచతురంగపంచాంగప్రస్తారంబులలోనఁ జతురంగప్రస్తారంబు ఏకమాత్రప్రస్తారంబనియును, ద్విమాత్రప్రస్తాంబనియును, త్రిమాత్రప్రస్తారంబనియును, మొదటఁ ద్రివిధంబయ్యెను. ఏకార్ధమాత్రప్రస్తారంబనియును, ద్వ్యర్ధమాత్రప్రస్తారంబనియును, త్ర్యర్ధమాత్రప్రస్తారంబనియును, చతుర్మాత్రప్రస్తారంబనియును, చతురర్ధమాత్రప్రస్తారంబని

(1) క్షత్రియజాతియన నిచట త్ర్యశ్రజాతియని యర్థము

యును, పంచమాత్ర పంచార్ధమాత్ర, షణ్మాత్ర షడర్ధమాత్రప్రస్తారంబులనియెడు నివ్విధంబున నంగశ్రేణిప్రకారంబు బహువిధంబై చెల్లుచుండు. మఱియు పంచాంగప్రస్తారంబు త్ర్యశ్రాది జాతిభేదంబులచేతను నాలుగు విధంబులయ్యెను. అర్ధమాత్రప్రస్తార, ఏకమాత్రప్రస్తార, ద్విమాత్రప్రస్తార, త్రిమాత్రప్రస్తారంబులనుచు నొక్కొక్కజాతికి నాల్గువిధంబులగుటం జేసి నాల్గుజాతులయందును పదునాఱుప్రస్తారంబులుం గలిగియుండు. చతురంగప్రస్తారంబులు మూఁటితోఁగూడ నిజప్రస్తారంబు యేకోనవింశతిభేదంబులం బ్రవర్తిల్లు. అందు మఱియు త్ర్యశ్రాగజాతీయపంచాంగప్రస్తారంబులలో నక్షరకాలభేదంబున నన్నియు నన్నివిధంబులై యుండు. ఎట్లన్న, నందులో మొదట త్ర్యశ్రప్రస్తారంబులో నర్ధమాత్రప్రస్తారంబును, అర్ధపాదమాత్రప్రస్తారంబును, అర్ధార్ధమాత్రప్రస్తారంబును, అర్ధార్ధపాదమాత్రప్రస్తారంబును, ఏకమాత్రప్రస్తారంబును, ఏకపాదమాత్రప్రస్తారంబును, ఏకార్ధమాత్రప్రస్తారంబును, ఏకార్ధపాదమాత్రప్రస్తారంబును, ఏకార్ధార్ధమాత్రప్రస్తారంబును, ఏకార్ధార్ధపాదమాత్రప్రస్తారంబును, ద్విమాత్రప్రస్తారంబును, ద్విపాదమాత్రప్రస్తారంబును, ద్వ్యర్ధమాత్రప్రస్తారంబును, ద్వ్యర్ధపాదమాత్రప్రస్తారంబును, ద్వ్యర్ధార్ధమాత్రప్రస్తారంబును, ద్వ్యర్ధార్ధపాదమాత్రప్రస్తారంబును, త్రిమాత్రప్రస్తారంబును, త్రిపాదమాత్రప్రస్తారంబును, త్ర్యర్ధమాత్రప్రస్తారంబును, త్ర్యర్ధపాదమాత్రప్రస్తారంబును, త్ర్యర్ధార్ధమాత్రప్రస్తారంబును, త్ర్యర్ధార్ధపాదమాత్రప్రస్తారంబును, చతుర్మాత్రప్రస్తారంబనియును, అనుద్రుతైకోత్తరంబైనయంగశ్రేణిప్రకారంబునఁ ద్ర్యశ్రప్రస్తారంబనేకవిధంబై యుండు మిశ్రప్రస్తారంబన్నది, అర్ధమాత్రప్రస్తారంబనియును, అర్ధపాదమాత్రప్రస్తారంబనియును, అర్ధార్ధమాత్రప్రస్తారంబనియును, అర్ధార్ధపాదమాత్రప్రస్తారంబనియును, అర్ధత్రయమాత్రప్రస్తారంబనియును, ఏకమాత్రప్రస్తారంబనియును, ఏకపాదమాత్రప్రస్తారంబనియును, ఏకార్ధమాత్రప్రస్తారంబనియును, ఏకార్ధపాదమాత్రప్రస్తారంబనియును, ఏకార్ధార్ధమాత్రప్రస్తారంబనియును, ఏకార్ధత్రయ

మాత్రప్రస్తారంబనియును, ద్విమాత్రప్రస్తారంబనియు ననుచుఁ ద్య్రశ్రంబునుంబోలె మిశ్రప్రస్తారంబనేక విధంబై యుండు.

ఖండజాతిప్రస్తారంబన్నది, అర్ధమాత్రప్రస్తారంబనియును, అర్ధపాదమాత్రప్రస్తారంబనియును, అర్ధద్వయమాత్రప్రస్తారంబనియును, ఏకమాత్రప్రస్తారంబనియును, ఏకపాదమాత్రప్రస్తారంబనియును, ఏకార్ధమాత్రప్రస్తారంబనియును, ఏకార్ధపాదమాత్రప్రస్తారంబనియును, ఏకార్ధద్వయమాత్రప్రస్తారంబనియును, ద్విమాత్రప్రస్తారంబనియును, ద్విపాదమాత్రప్రస్తారంబనియు నిత్తెఱంగున ఖండజాతిప్రస్తారంబు మిశ్రజాతిప్రస్తారంబునుంబోలె బహువిధంబై యుండు.

మఱియు సంకీర్ణప్రస్తారంబన్నది, అర్ధమాత్రప్రస్తారంబనియును, అర్ధపాదమాత్రప్రస్తారంబనియును, అర్ధద్వయమాత్రప్రస్తారంబనియును, అర్ధద్వయపాదమాత్రప్రస్తారంబనియును, అర్ధత్రయమాత్రప్రస్తారంబనియును, అర్ధత్రయపాదమాత్రప్రస్తారంబనియును, అర్ధచతుష్టయమాత్రప్రస్తారంబనియును, ఏకమాత్ర ప్రస్తారంబనియును, ఏకపాదమాత్రప్రస్తారంబనియును నీక్రమంబున సంకీర్ణప్రస్తారంబు ఖండప్రస్తారంబునుంబోలె బహువిధంబై యుండు. ఇట్లు చతుర్విధంబులైన పంచాంగప్రస్తారంబులు కాలభేదంబున భిన్నభిన్నప్రకారంబులై యన్నియు నన్నివిధంబులై యొప్పుచుండు. ఇదియునుంగాక త్ర్యశ్రాదిజాతులయందుఁగల్గు ప్రస్తారంబులలో ననుద్రుతపెట(1) ప్రస్తారంబేల లేదన్న ననుద్రుతంబునకుఁ గ్రిందిభేద్యంబైన యల్పాంగంబు త్ర్యశ్రాదులయందు లేదుగాన నాజాతులలోనఁ బాదమాత్ర ప్రస్తారంబు లేదయ్యె. (2)విప్రజాతియందుఁగల్గు ప్రస్తారంబులలో ద్రుతపెటప్రస్తారంబేల లేదన్న నాజాతియందు

(1) అనుద్రుతమునకంటెఁ దక్కువైనయంగములుకల ప్రస్తారంబని యర్థము.

(2) చతురశ్ర జాతియని యర్థము.

ద్రుతంబునకుఁ గ్రిందియల్పాంగంబుగాని దానికంటె నల్పాంగంబు గాని లేదుగాన ద్రుతమునకుం గ్రిందిభేద్యంబైన యంగంబు లేదయ్యె. అట్లుగావున తజ్జాతీయార్ధమాత్రద్రుతప్రస్తారంబు లేదని తెలియవలయు.

ఇట్లు బహుప్రకారంబైన ప్రస్తారంబునకుఁ గార్యంబేమియనినఁ బంచజాతీయంబులైన తాళంబులనంతంబులుగావున నిన్నిమాత్రల మహాత్తులిఖించి ప్రస్తరించిన నెన్నితాళంబులు పుట్టుననియెడి తాళ సంఖ్యాజ్ఞానంబు ప్రస్తారంబునఁగాని గలుగనేరదుగావున నట్టి ప్రస్తారంబు సేయు నేర్పేర్పఱించెద నాకర్ణింపుము —

సీ॥ ఏ జాతిలోనైన నెసగిప్రస్తారయో
గ్యంబులైనట్టి యంగములునిలిపి
యందులోభేదింపనైన యంగముక్రింద
నల్పాంగము ఘటించియందుశేష
మక్షరకాలక్రమానురూపంబుగా
నొగిమహాత్తొనరించ యోగ్యమైనఁ
బొనరించి తద్వామముననిల్పి తత్శేష
మట్టైనా యట్లుమహాత్తు కేయు,

గీ॥ దగినఁగావించియదియును దాని శేష
మధికమల్పాంగకమనుచు నాకుడినినె
డమను నిడి యథాంగము యథాంగముప్రాయఁ
దగును బ్రస్తారములను సదాశివేంద్ర. 11

గీ॥ ఇటుల సర్వద్రుతాంత స్ఫుటములగుచు
విప్రజాతిని ప్రస్తారవిధములమరు
నట్లువెలయుసర్వాంతము నను ద్రుతాంత
మగు నితరప్రస్తారములు సదాశివేంద్ర. 12

గీ॥ అగ్రజాతికినల్పాంగ మగుద్రుతంబె
యితరజాతులకల్పాంగ మీాయనుద్రు
తంబె యవిదక్క నల్పాంగకంబులేదు
తలఁపఁబ్రస్తారములను సదాశివేంద్ర. 13

వ॥ ప్రస్తారంబునకు సులభంబుగా నొక్కవిశేషంబెఱింగిం
చెద, నది యెట్టిదనిన——

సీ॥ చతురశ్రజాతీయచాటులఘువుక్రింద
ద్రుతములు రెండు పొందుగ ఘటిల్లుఁ
త్ర్యశ్రజాతీయమౌ తగలఘువుకుఁగ్రింద
మూఁడుద్రుతంబులు మొనసియుండు
మిశ్రజాతీయసమ్మితలఘువుకునిల్చు
ద్రుతములు మూఁడనుద్రుత మొకటియు
ఖండజాతినిగల్గు ఘనలఘువుకుఁగల్గు
ద్రుతములు రెండునుద్రుత మొకండు

గీ॥ లలితసంకీర్ణజాతీయలఘువుక్రింద
ద్రుతములొకనాలుగొకయను ద్రుతమునిల్చు
ననుచుఁబ్రస్తారములు నేయునవసరములఁ
దజ్ఞులాడుదురయ్య సదాశివేంద్ర. 14

వ॥ ఇట్లు నిజప్రస్తారంబు సవిస్తరముగావివరించి యింకఁ (1) దద్భేదంబైన ఖండప్రస్తారంబు సప్రపంచంబుగా నిరూపించెద. అది యెట్టిదనిన నాఖండప్రస్తారంబిన్ని మాత్రలనిజప్రస్తారంబులోన నిట్టి యంగంబులేని తాళంబు లెన్నియనియు నిన్నిన్ని యంగంబులతోఁ గూడినతాళంబు లెన్నెన్నియనియు నుద్దేశించి ప్రత్యేకంబును సకల ప్రస్తారంబులయందును ఖండఖండంబులుగానెత్తి ప్రస్తరించుటంజేసిఖండప్రస్తారంబను నామధేయంబునంబరగె. అట్టి ఖండప్రస్తారంబు హీన

---

(1) దద్భిన్నమైన యని సాధుపాఠము

ప్రస్తారంబనియును, యుక్తప్రస్తారంబనియును రెండువిధంబులై వర్తిల్లు. అందు హీనప్రస్తారయుక్తప్రస్తారంబులు చతురంగపంచాంగభేదంబున మఱియు నిరుదెఱంగులై యుండు, నందు జతురంగహీన (1) ప్రస్తారంబు సర్వప్రదుతాంతంబనియును నుద్దిష్టాదికసర్వప్రదుతాంబనియును ద్వివిధంబై యుండు. పంచాంగహీనప్రస్తారయుక్తప్రస్తారంబులు సర్వానుప్రదుతాంతంబులనియును నుద్దిష్టాదికసర్వానుప్రదుతాంతంబనియును రెండుహారువులం బ్రవర్తిల్లు. అట్టి ఖండప్రస్తారంబునకు నిజపస్తారంబునకుంబోలె జాతిమాత్రాదిభేదంబులచేత నెన్నెన్ని భేదంబులుతోఁచునో యన్నన్ని భేదంబులుఁగల్గియుండు. మరినిజప్రస్తారమునకుంబోలె ప్రస్తారవిధానంబు ఖండంబునకు సమానంబైనను దానికంటె యంత్రాద్యనుసరణాదివిశేషంబులు ఖండప్రస్తారప్రధానంబులై వింతవింతలుగాఁ గొన్ని దీనికిఁగలుగుటం జేసి యివి ప్రత్యేకంబుగా వివరించవలసియుండె తల్లక్షణంబెఱుంగించెద నాకర్ణింపుము-

కం॥ ఎన్నెన్ని యగునుయంత్రము
లన్నన్ని విధాలచేతసమరుచునుండుఁ
బన్నుగ ఖండప్రస్తా
రోన్నతవిభవము సదాశివోర్వీనాథా. 15

కం॥ ఇరునాలుగువిధములచేఁ
బరగినప్రస్తారఖండబాహుళ్యము దా
మరిప్రతియంత్రము వేర్వే
రరయ నొక్కొటొకటి సదాశివా బహువిధముల్ 16

వ॥ అది యెట్టిదనిన ఖండప్రస్తారంబు యంత్రభేదంబులచేత బహువిధంబైన తెఱంగెఱుంగించెద. అట్లుప్రసిద్ధంబులైన చతురశ్రత్ర్య

---

(1) చతురంగయుక్తప్రస్తారంబు మాతృకలోఁ జేర్పఁబడలేదు.

శ్రాది పంచజాతీయయంత్రంబు లిరువదినాలుగింటిలోన మొదటని
రూఢంబులగు చతురశ్రయంత్రంబులు నాలుగింటిలోన మొదటిద్రుత
యంత్రంబునందు విషమ సమకోష్ఠానురోధంబుగా యంత్రంబు ఫలంబు
లొసంగుచుం బ్రత్యేకించి ఖండఖండంబుగానుద్దేశించుచు విభజించుటం
జేసి ద్రుతహీన తాళప్రస్తారంబనియును, ఏకద్రుతయుక్త తాళప్రస్తా
రంబనియును, ద్రుతద్వయయుక్త తాళప్రస్తారంబనియును, ద్రుత
త్రయయుక్త తాళప్రస్తారంబనియును, చతుర్ద్రుతయుక్త తాళప్రస్తారం
బనియును, పంచద్రుతయుక్త తాళప్రస్తారంబనియును, షడ్ద్రుతయుక్త
తాళప్రస్తారంబనియును, సప్తద్రుతయుక్త తాళప్రస్తారంబనియును,
ద్రుతాష్టకయుక్త తాళప్రస్తారంబనియును, నవద్రుతయుక్త తాళప్రస్తారం
బనియునిట్లు బహుభంగులం బ్రవర్తిల్లు. మఱియు లఘ్వాదియంత్రంబుల
మూఁటియందును గ్రమంబుతోడ లఘుహీనప్రస్తారంబనియును, గురు
హీనప్రస్తారంబనియును, ప్లుతహీనప్రస్తారంబనియును, ఏకలఘుయుక్త
ప్రస్తారంబనియును, ఏకగురుయుక్తప్రస్తారంబనియును, ఏకప్లుతయుక్తప్ర
స్తారంబనియును, ద్విలఘుయుక్తప్రస్తారంబనియును, ద్విగురుయుక్తప్ర
స్తారంబనియును, ప్లుతద్వయయుక్తప్రస్తారంబనియును, త్రిలఘుయుక్త
ప్రస్తారంబనియును, త్రిగురుయుక్తప్రస్తారంబనియును, ప్లుతత్రయ
యుక్తప్రస్తారంబనియును, చతుర్లఘుయుక్తప్రస్తారంబనియును, చతు
ర్గురుయుక్తప్రస్తారంబనియును, ప్లుతచతుష్టయయుక్త తాళప్రస్తారంబ
నియు నిట్లు చతురంగ ఖండప్రస్తారంబనేకవిధంబై విలసిల్లు. ఇవ్విధం
బున నితరతిశ్రియాది (1) జాతీయయంత్రములలోన జాతిచతుష్టయ
మునకు సాధారణంబైన యనుద్రుతయంత్రంబునందు సబిందునిర్బిందు
స్థానానుగుణంబుగా యంత్రఫలంబుఁజూచి నిర్దేశించుటంజేసి యను
ద్రుతయుక్తప్రస్తారంబును యనుద్రుతహీనప్రస్తారంబును తత్తత్తాళ
సంఖ్యాయుక్తంబులై యనుద్రుతయంత్రంబులైన ఖండప్రస్తారంబు
లనేకవిధంబులై యుండు. తక్కిన ద్రుతాదియంత్రంబులు నాల్గింటి

---

(1) తిశ్రియాది యనఁద్ర్యశ్రాది యనియర్థము

యందును యంత్రఫలానురోధనంబుగా నిర్దేశించుటంజేసి క్రమంబుగా ద్రుతహీన, లఘుహీన, గురుహీన, ప్లుతహీన తాళప్రస్తారంబులనియు, ఏకద్రుతయుక్త, ఏకలఘుయుక్త, ఏకగురుయుక్త, ఏకప్లుతయుక్తతాళప్రస్తారంబులనియును, ద్రుతద్వయద్రుతత్రయ ద్రుతచతుష్టయ ద్రుతపంచయుక్తతాళప్రస్తాదంబులనియును, ద్విలఘు త్రిలఘు చతుర్లఘు పంచలఘుయుక్తతాళప్రస్తారంబులనియును, ద్విగురు త్రిగురు చతుర్గురు పంచగురుయుక్తతాళప్రస్తారంబులనియును, ద్విప్లుత త్రిప్లుత చతుఃప్లుత పంచప్లుతయుక్తతాళప్రస్తారంబులనియు నివ్విధంబున నేకోత్తరవృద్ధిగా నాయాయియంత్రంబులయందు వింతవింతలుగా ఖండప్రస్తారంబులు ఒహుప్రకారంబులై ప్రవర్తిల్లు. ఇట్టిఖండప్రస్తారంబు నిజప్రస్తారంబుకంటెఁ బ్రస్తరించుటయందు విశేషంబుగలుగుటంజేసి వేరుగఁ దల్లక్షణంబు వివరించెద నాకర్ణింపుము.

సీ॥ మాత్రలనియమమే మరకనే పట్టున
మొదట నెత్తిన తాళమును లిఖించి
యేయంత్రమాయంత్ర మెడపకఁ జేబట్టి
యాయంత్రమునఁ గూర్చినట్టి సంఖ్య
వెంబడి విడువక విప్రాదిజాతికిఁ
దద్రుతాను ద్రుతాంతాదినియతి
కుద్దేశవిధమున కొఱపాఱలులేక
యుండఁ బ్రస్తారము ఘనమతోడఁ

గీ॥ గూర్చినత్తరి గొప్పలు కుఱుచలనుచు
నంగనియమంబులొకచోట నమరు నమర
నది యెఱుంగుమ జాగ్రత వదలకెపుడుఁ
దజ్ఞులది కూర్తురయ్య సదాశివేంద్ర. 17

సీ॥ ప్లుతముఖంబులక్రింద ద్రుతమైనలఘువైన
గురువైన నిల్పు నెగ్గరయవలదు

గురువొక్కచోట నాల్గు ద్రుతములునిల్చు
మూఁడు లఘువులొచోఁ బ్లుతము నిల్చు
లఘుయుగ మొకచో మెలఁగు గురునకుఁగ్రింద
నొకలఘువును ద్రుతయుగళమమరు
నెడమను భేద్యాంగ మిట్లుండఁగుడినున్న
భేద్యాంగ మేద్రైనఁ బెంచుకొనుచు

గీ॥ నేమ మెడలక ఖండంపునియతినిట్లు
బ్రస్తరింపఁగ నధికమల్పంబుతోటి
రీతిఁగుడియెడమల నిల్పునీతిమాత్ర
మందు విలసిల్లును రహీనసదాశివేంద్ర. 18

కం॥ ఈగతి ఖండప్రస్తా
రాగోచరమహిమ లితరమగుజాతులకుఁ
భాగింప నడియనుద్రుత
భాగురమగు సదాశివేంద్ర భాకరభాగా. 19

వ॥ ఇట్టి దాళప్రస్తారంబులు పారావారంబులభంగి నపారంబులై వెలయు, నట్టి పారావారాంబుల పారంబులఁగనఁదలంచి మహానటపుత్రుండైన హేరంబుండు ప్రస్తరించి తత్తత్తాళప్రస్తార పారావారపారంబులిప్పటికింగననేరక యుండు నని పెద్దలాడుట నిజంబుగావున నట్టిప్రస్తారంబులంబ్రస్తరించి మనుష్యులెట్లుపారంబుఁ గాంతురు. కావున నిట్లు ప్రస్తరింపంజెప్పిన యుపాయంబుచేతఁ గుశాగ్రబుద్ధియైన పురుషుండు నేర్పరియై కుశలుండై కొన్నిప్రస్తారంబులు కావలసినయంత ప్రస్తరించుకొని తౌర్యత్రికవ్యవహారార్థంబుగాఁదాళంబులగ్రహించుకొని వ్యవహరింపఁ దగునని చతురులైన విద్వాన్నటమణులంగీకరింతురిది నిజంబు, నీచిత్తంబున నవధరింపుము. ఇంకనష్టోద్దిష్టప్రకారంబెఱింగించెద. తత్ప్రకారంబెట్టిదనిన, ప్రస్తారంబుఁజేసిన నిన్నిమాత్రల తాళప్రస్తారంబులలోన నిన్నవ

తాళంబెట్టిదని యడిగినఁ దన్నష్టతాళాంగంబుల సంగ్రేణిసంఖ్యా క్రమంబుఁ జూచుకొని తత్తజ్జాతిసంఖ్యాక్రమంబునఁ దెలియఁజేయుట నష్టవిధంబగుయును, యిన్నిమాత్రలప్రస్తారంబులలోన నిట్టియంగంబులం గలిగిన తాళంబెన్నవదని యడిగిన నాయుద్దిష్టతాళక్రమంబు నష్టతాళోదారక్రమంబున(?) నెఱఁగించుట యుద్దిష్టవిధంబని యొఱుంగఁదగు. అదియుఁ జతురశ్రాదిజాతులకన్నిటికింగలిగియుండు క్రమంబున నన్నియు నెఱింగించెద నాకర్ణింపుము —

సీ॥ అడిగినసంఖ్య మహాత్తుసంఖ్యలతోనఁ
 ద్రోసి యంత్యోపాంత్యతుర్యములను
గూడి ప్లుతంబునకును భుక్తి రెండిండ్లు
 వెంబడిగాఁద్రోసి వెండి గురువు
కలరునంత్యోపాంత్యములఁగూర్చి రెండిండ్లు
 భుక్తిఁ ద్రోసి యింపులఁ జెలంగ
లఘువున కొరయిల్లు లలిఁగూర్చి యొకయిల్లె
 భుక్తిద్రాయుచుఁ జేతఁ బొసఁగు లెక్క

గీ॥ యింటిలెక్కకుఁదగ్గిన నిడుచుద్రుతలు
మాత్రకొదవకు ద్రుతలనేమరకనిడుదు
నీతెఱంగునఁ జతురంగజాతినష్ట
తాళమెఱఁగించఁదగును సదాశివేంద్ర. 20

సీ॥ చతురశ్రతాళసంగతి నున్నలఘు గురు
 ప్లుతములఁ గాంచి యాపొక్కినిండ్లు
నవరించినరియైన సంఖ్యల కవివచ్చె
 నని భుక్తులారీతి నమరఁద్రోసి
ద్రుతములఁ గనుఁగొని ద్రుతలివి సరిపోని
 లెక్కకువచ్చిన దిక్కులనుచు

మాత్రలకొదవకు మరిద్రుతలని చెప్పి
నరిలెక్కలన్నియు సరివినొక్క

గీ॥ లెక్కఁగాఁగూర్చియాయంతు లెక్కమొదటి
లెక్కలోఁద్రోసి మిగిలిన లెక్కఁజూచి
తెల్పఁదగుఁ దాళమీదిక్కఁదనుచుఁ
దనరు నుద్దిష్టమునకు సదాశివేంద్ర. 21

వ॥ ఇవి చతురశ్రనష్టోద్దిష్టవిధంబులు. ఇంకఁ ద్ర్యశ్రనష్టోద్దిష్టంబు లెఱింగించెద —

సీ॥ అడిగినసంఖ్య మహత్తుసంఖ్యను డించి
యంత్యముపాంత్యషడర్కములను
గూర్చి ప్లుతానకు గొబ్బుననాఱిండ్లు
భుక్తికిఁద్రోయుచుఁబోఁగ గురువు
కంత్యముపాంత్యవష్టాంకముల్ గూడి వెం
బడిగాను భుక్తియాఱెడలఁద్రోసి
యంత్యముపాంత్యంబులతికించి లఘువుకు
భుక్తికినాల్గిండ్లు పంచి ద్రుతకు

గీ॥ నొక్కయిలుఁగూర్చి భుక్తియు నొకటిఁద్రోసి
యింటిలెక్కకుఁ జేలెక్క యొంటకున్నఁ
దగు ననుద్రుతమిదంగకొదవకు నదియె
తనరఁద్ర్యశ్రనష్టమిది సదాశివేంద్ర. 22

సీ॥ త్ర్యశ్రతాళమునందుఁ దద్గురులఘుగురు
ప్లుతములుఁగని యట్టి పోల్కనిండ్లు
జతఁగూర్చి సరివచ్చుసంఖ్యలకివి నిల్చె
ననిఁ దెలిపి భుక్తుల నట్లఁద్రోసి
యట యమద్రుతలున్నవి నటపోని తె

కట్టలకువచ్చెనని చొక్కముగఁ జెప్పి
కొమరొప్ప మాత్రలకొదవకు లఘ్వద్రుత
లనిఁదెల్పిసరిలెక్కలన్నిఁగూడి

గీ॥ యొక్కటిగఁజేర్చియాలెక్కనొగి మహత్తు
సంఖ్యలోఁద్రోసి తక్కనసంఖ్యఁజూచి
పల్కఁదగు నిట్టితాళమీపట్టుదనుచుఁ
ద్ర్యశ్రకోద్దిష్టమునకు సదాశివేంద్ర. 23

వ॥ ఇంకమిశ్రనష్టోద్దిష్టంబు లెట్టిదనిన—

సీ॥ అడిగినసంఖ్యమహత్తుసంఖ్యల నూడ్చి
మొనసి యంత్యోపాంత్యమునిసు కేంద్రు
లనుగూడి ప్లుతమునకనువొంద నేడింట్లు
త్రోయుచు భుక్తిగుర్తుగ గురువుకు
దీప్తినంత్యోపాంత్యసప్తమంబులఁగూర్చి
యెడపక భుక్తి కేడింట్లఁద్రోసి
లఘువుకంత్యోపాంత్యలాలిత్యముగ భుక్తిఁ
ద్రోచియు నైదింట్లు ద్రుతకునొక్క

గీ॥ యిల్లెగూర్చియు భుక్తి యొక్కిల్లెత్రోసి
చేతిలోలెక్కసరిపోమి చేతద్రుతమి
తమిది చేలెక్కలేకున్నఁదగునన్నద్రు
తమితమిశ్రమమునకు సదాశివేంద్ర. 24

సీ॥ మిశ్రతాళమునఁగ్రమ్మిన ద్రుతలఘుగురు
ప్లుతములఁగని తొంటిగతిని యింట్లు
సమకూర్చిసరివచ్చు సంఖ్యలకివికల్లై
నని భుక్తులెప్పటియట్ల ద్రొబ్బి
యందన్నద్రుతఁజూచి యవిసరిపోని లె

క్కువచ్చిననుచు నిక్కముగ వదరి
పదరకమాత్రకు కొదవకనుద్రుత
లని సరిలెక్కయాద్యంతో మొక్క

గీ॥ రొంటుగాఁజేర్చి యాసంఖ్యయొగిమహత్తు
సంఖ్యలోఁద్రోచ్చిచిక్కిన సంఖ్యపట్టి
యిట్టితాళంబులీపట్ల నెసఁగుననిసఁ
దనరు నుద్దిష్టమనఁగ సదాశివేంద్ర. 25

వ॥ మరియు ఖండనష్టోద్దిష్టంబులెట్టిదనిన—

సీ॥ అడిగినలెక్కమహత్తులోఁద్రోసియం
త్యముపాంత్యపంచమదశమములను
నలికించి ప్లుతమునకైదిండ్లఁద్రోసి భు
క్తికి గురువునకు నంతిమముపాంత్య
శరములుఁగూర్చి నిచ్చలుభుక్తికైదిండ్లు
సడలించి లఘువుకుఁ జక్కగాను
నంత్యముపాంత్యంబు హత్తించి మూఁడిండ్లు
భుక్తిఁ ద్రోసి ద్రుతకుఁబూన్చి యంత్య

గీ॥ మొకటిభుక్తియు నొకయిల్లె యొసఁగి చేతి
లెక్కతగ్గ ననుద్రుతలెక్కడించి
మాత్రకొదవకనుద్రుతమాత్రమునుపఁ
దగును ఖండనష్టమున సదాశివేంద్ర. 26

సీ॥ ఖండతాళమునఁజక్కఁగ ద్రుతలఘుగురు
ప్లుతములఁజూచి యాపోల్కిగృహము
లలవరింపుచు సరియైన సంఖ్యలకివి
కలవనిభుక్తుల కరణిఁద్రోసి
యందనుద్రుతలెంచి యవి సరిపోవని

లెక్కలఁగని యవలీలఁ దెలిపి
యాయనుద్రుతములే యటమాత్రకొదవకు
ననిచెప్పి సరిలెక్కలన్ని యొక్క

గీ॥ వర్గపుఁగూడి యాలెక్కవడిమహత్తు
లెక్కలోఁద్రొబ్బి నిల్చినలెక్కఁజూచి
మేటియగునిట్టితాళ మీచోటిదనినఁ
దగును నుద్దిష్టమునకు సదాశివేంద్ర. 27

వ॥ ఇఁకసంకీర్ణజాతీయనష్టోద్దిష్టంబుల నేర్పఱిఁచెద నాకర్ణింపుము.

సీ॥ అడిగినసంఖ్యమహత్తు సంఖ్యనుద్రోసి
యంత్యముపాంత్యంబునల విరించి
పర్వంబులనఁగూర్చి పరఁగఁ దొమ్మిదియిండ్లు
భుక్తకిఁద్రోసియుఁ బోరి గురునకు
నంత్యముపాత్యంబు నావిరించినిఁగూర్చి
భుక్తిఁదొమ్మిదియిండ్లు పొనరఁద్రోసి
యమరించి లఘువుకునత్యముపాత్యంబు
భుక్తికేడిండ్లు సొంపునను బెనిచి

గీ॥ యొక్కటిఘటించిభుక్తికి నొకటిడించి
చేతిలోలెక్కసరిపోమి చేసనద్రు
తములఁగూర్చి కొదవకు ద్రుతములెగూర్పఁ
దగు విమిశ్రసష్టమున సదాశివేంద్ర 28

సీ॥ సంకీర్ణతాళ మెంచఁగ ద్రుతలఘుగురు
ప్లుతములఁగాంచి యాస్థితిని యిండ్లు
(1) నవరించి సరివచ్చు సంఖ్యలకివిచె

(1) ఈ సీసపాదము మాతృకలో నీరీతిఁ గానఁబడుచున్నది "ఖండించి సరివచ్చు సంఖ్యలకివివచ్చె" ఇచ్చట 'ఖండించి' యనుపదము యొప్పార్థము నిచ్చుచున్నది మఱియు యతిభంగమునకుఁగూడ కారణమగుచున్నది.

నని తెలిసి మున్నటియట్లభు క్తిఁ
జూచి యనుద్రుతచోట్లవి సరిపోని
సంఖ్యలవనుచు నిశ్చయముచేసి
మాత్రలకొదవకు మలయునను ద్రుత
లనియును సరిలెక్కలన్ని జేర్చి

గీ॥ (1) లెక్కయొక్కటఁగూర్చి యాలెక్క మొదటి
లెక్కలోఁద్రోచ్చి మిగిలిన లెక్కఁగొనుచు
చక్కనిటువంటి తాళమిాచక్కఁదనిసఁ
దనరు నుద్దిష్టమనఁగ సదాశివేంద్ర. 29

వ॥ ఇవ్విధంబున సకలజాతీయతాళవృత్తంబుల నష్టోద్దిష్టంబుల తెలంగెఱింగించితి. ఇఁకఁ జతురశ్రాదిపంచజాతీయమేరులక్షణంబు లెఱింగించెద. అదియు జాతిలక్షణానుద్రుతద్రుతాది కాంగ నిచయప్రధానతంత్రంబులగుటంజేసి యాయంత్రంబులకుఁ గ్రమంబుగా ననుద్రుతయంత్రంబనియును (2) ద్రుతయంత్రంబనియును లఘుయంత్రంబనియును గురుయంత్రంబనియును ప్లుతయంత్రంబనియును వేర్వేర నాయంత్రగతి ప్రధానాభిధానంబులుఁ గల్గియుండు. ఇట్లు పంచవిధంబులైన యాయంత్రంబులకు మేరువులనియును గోపురంబులనియును చక్రంబులనియును వలయంబులనియును నామంబులనేకంబులు గలవు. తత్తన్నామధేయంబులచేత నీమేరులక్షణంబుల వివరించెద, నచ్చటచ్చట బుద్ధిమంతులుచూచి తెలియవలయు. అట్లు పంచాంగ ప్రాధాన్యముచేఁ బంచవిధంబులైన మేరువులు జాతిభేదంబులచేతను మఱియుఁ బంచవిధంబులైయుండు. ఇట్లు (3) పంచవిధంబులైన మేరు

---

(1) ఈ సీసముయొక్క గీతిలోని మొదటి రెండుపాదములు మాతృకలో నీ క్రిందివిధముగాఁ గన్పడుచున్నది. "లెక్కయొక్కగాగూర్చి యా లెక్క మొదటి, లెక్కలో ద్రొబ్బిమిక్కిలి లెక్కగొనుచు'

(2) "ద్రుతయంత్రంబనియును" అను నీవాక్యము మాతృకయందుఁగానంబడుటలేదు.

(3) మాతృకలో "దశవిధంబులైన' అనియున్నది

వులు జాతులలోనఁ బ్రత్యేకంబుగాఁ జతురశ్రజాతి చతురంగ ప్రధానంబు గావునఁ దజ్జాతియందుఁ జతుర్విధంబులయ్యెను. త్ర్యశ్రాదిజాతులు నాల్గును పంచాంగప్రధానంబులగుటంజేసి తజ్జాతులందుఁ బ్రత్యేకించి పంచాంగప్రధానంబులయ్యెఁ గావున చతురశ్రయంత్రంబులు నాల్గును త్ర్యశ్రాదియంత్రంబులు నిరువదిభేదంబుల నేకంబుగా లెక్కించి వర్గించిన నిరువదినాల్గుభేదంబులై వర్తిల్లు. ఇట్లు చతుర్వింశతి భేదంబులం బ్రవర్తిల్లు సకలజాతీయయంత్రంబులకు నిరూపణప్రయోజనం బేమి యనిన నాజాతియందు నిన్నిమాత్రలప్రస్తారంబులలోన నిన్నియంగంబులుళేని తాళంబులిన్నియనియును, యన్నియంగంబులుఁగల్గిన తాళంబులిన్నియనియునుఁ దెలిసి చెప్పుటకు సాధనంబులగుటంజేసి, యీయంత్రనిరూపణంబు సప్రయోజనంబేకాని యప్రయోజనంబు కాదిది యట్లుండనిమ్ము కాండతాండవంబులుచాలు. తన్నిరూపణ ప్రకారంబెట్టిదనిన. ఇట్లు చతుర్వింశతిప్రకారంబులైన గోపురంబుల లోన వేర్వేర లక్షణపరీక్షలు క్రమంబుగాఁ జేయఁదగుటంజేసి జాత్యుద్దేశక్రమంబున మొదటఁ జతురశ్రయంత్రంబులు నిరూపింపఁబూని యందులో నుద్దేశానుగుణంబుగా ద్రుతయంత్రంబు మొదటిది గావునఁ దల్లక్షణంబు నిరూపించెద నాకర్ణింపుము.

కం॥ చతురశ్రజాతి మొదలుగ
వితతాళల జాతులకును వివరించెద నే
ద్రుతయంత్రలేఖనక్రమ
మతులితగతి శ్రీసదాశివావనీరమణా. 30

కం॥ మొదటిల్లొక్కటి వ్రాయుచుఁ
గదియింపుము రెండురెండుగా మీఁదిండ్లన్
మదికెంతవలసెనంతయుఁ
బదభిజ్ఞానాఢ్య శ్రీసదాశివనృపతీ. 31

మ॥ మొదటింటన్ ద్రుత మొక్కటుంచుకొని యింపౌల్ గుల్కనొం
డొండుగాఁ
దుసదస్కన్ ద్రుత పెచ్చుగూర్చగ మహాత్ముల్ చేసిజాదిండ్లకై
నొదిగింపన్ దగు సంగపంక్తిచతురశ్రోదార జాతిన్ ద్రుతా
న్వదయంత్రాదిగ శ్రీసదాశివమహీపా నాల్గుయంత్రంబులన్

కం॥ సమకోష్ఠవిషమకోష్ఠ
క్రమమిది వినుమిందు ద్రుతముఁగల యవి విషమా
ఖ్యములగును లఘువు గురువు ప్లు
తములన్నవి సమములగు సదాశివభూపా ౩౩

కం॥ అమరఁజతుర్వింశతియం
త్రములకుఁదగుఁ గ్రిందిబంతి దగ్గరియాశల్
క్రమముగ జాదిటిబంతుల
కమరునె యది శ్రీసదాశివావనీనాథా. ౩౪

కం॥ వరలఘుగురుప్లుతంబుల
కిరవగు కోష్ఠములకాశయింపగుగాకా
పరమాశ కడమయిండ్లకుఁ
దరమా యొనఁగూర్చ శ్రీసదాశివశౌరీ. ౩౫

కం॥ ద్రుతయంత్రమహాత్ముల సం
గతిఁబొల్పడి రెండురెండుగా మనునిండ్లన్
జతురత నొక్కటిలెక్కలె
యతికింపుము శ్రీసదాశివావనీరమణా. ౩౬

సీ॥ తగద్రుతయంత్రమందలి క్రిందిబంతిని
విషమకోష్ఠాలకు వెరఁగుఁగూర్చ
వలయు నంత్యోపాంత్యములు తుర్యమష్ఠముల్
కూర్చిపిమ్మట సమకోష్ఠములకు

నంత్యము విడిచి యుపాంత్యతురీయమ
ష్ఠములఁగూర్పఁగఁదగు సరసముగను
నవలనాపై బంతులందు విషమకోష్ఠ
ములకు నంత్యోపాంత్యములు తురీయ

ఆ॥వె॥ షష్ఠములనుగూడి సమకోష్ఠములకెల్ల
నంత్యమును విడిచి యథాంత్యసహిత
ముగ నుపాంత్యతుర్యములు షష్ఠమునఁగూర్ప
నగును శ్రీసదాశివావనీంద్ర. 37

కం॥ వివరించెద వినుము సదా
శివవసుధానాథతిలక చెల్వుగఁజతుర
శ్రవరద్రుతయంత్రఫల
ప్రవినుతలక్షణము శాస్త్రపద్ధతి వెలయన్ 38

సీ॥ వెసనధఃపంక్తిలో విషమకోష్ఠపుక్రింది
లెక్కలోకొక్కద్రుత లెక్కతాళ
ములటంచు మీఁదిలెక్కలు మూఁడునైదును
లెక్కమొదలుచేసి లెక్కచేత
ద్రుతగల్గుతాళనంతతులని పలికియు
సమకోష్ఠములక్రిందిసంఖ్యలెల్ల
ద్రుతహీనములటంచు మతినెంచి మీఁదిబం
తులలెక్క రెండుమొదలుగను సరి

ఆ॥వె॥ లెక్కచేత ద్రుతలయెక్కువల్ కలిగిన
తాళమనుచుఁజెప్పఁదగు మహాత్మ
సరసలెక్కలెల్ల సర్వద్రుతములన
వయ్య శ్రీసదాశివక్షితీంద్ర. 39

కం॥ చతురశ్రలఘుగురుప్లుత
యుతయంత్రవిలేఖనంబు సుజ్వలసంఖ్యా
గతియుఫలక్రమమును శా
శ్వతముగ నెంచెద సదాశివక్ష్మారమణా 40

కం॥ చతురశ్రద్రుతయంత్రము
గతి నాలఘుయంత్రవిధముఁగని వ్రాయఁదగుఁ
వితరణవైభవజితసూ
తతనయ చెఱుకూరి శ్రీసదాశివసదయా. 41

సీ॥ చతురశ్రలఘుమేరునరణియందొనరిన
యధరపంక్తికి నుపాంత్యంబు విడిచి
యంత్యతుర్యములతో నవలిషష్ఠముఁగూర్చి
వరుసతోఁబైనున్న వరుసలకును
నంత్యంబుతో నుపాంత్యాధరస్థానంబు
తుర్యషష్ఠంబులఁదోడుతోడఁ
బెనచి క్రిందిటిబంతిఁబెనఁగొన్న లెక్కలు
లఘుహీనతాళములనుచు నుడివి

గీ॥ మీఁదిబంతుఁలు నెలకొన్న మేటిలెక్క
లొకటి రెండు మొదలుగ నేకోత్తరముగఁ
గలుగులెక్కల లఘుయుక్తములని దెలుప
వలయు భరతజ్ఞులు సదాశివక్షితీంద్ర. 42

గీ॥ మొదట మూఁడిండ్లు లిఖయించి పిదప నాల్గు
మీఁదినెలవులు ఘటియించి మేటినటుఁడు
వలసినంతయు గురుమేరువలయుమిట్లు
వ్రాయవలయునయ్య సదాశివక్షితీంద్ర. 43

సీ॥ గురుయంత్రమునఁ గ్రిందివరుసఁదుర్యముఁగూర్చి
యంత్యముపాంత్యషష్ఠాంకములను

నతికించి పై బంతులందుఁ దుర్యాధర
స్థానమంతో్యపాంత్యషష్ఠములను
గూర్చి క్రిందిటిబంతిఁగూర్చున్న లెక్కలు
గురుహీనములటంచు గురు తెలంగి
యూర్ధ్వపంక్తుల లెక్కలొకటిరెండునుమూఁడు
మొదలునేకోత్తరముగను బెరుగు

గీ॥ సంఖ్యలనువుగఁ జేకొని శాస్త్రవిదులు
గురుసమన్విత తాళనికరములనుచుఁ
దెల్లమిగఁజూచి బోధింతురెల్లజనుల
చిత్తజసరూప శ్రీసదాశివమహీప. 44

కం॥ ఐదుగృహంబులు మొదటను
మోదముతో వ్రాసి యారు ముఖ్యగృహంబుల్
మీఁద లిఖింపుము ప్లుతయం
త్రోదయమున శ్రీసదాశివోర్వీనాథా. 45

సీ॥ భూదేవజాతిలోఁ బ్లుతయంత్రమునఁగ్రింది
దొంతికంతో్యపాంత్యతుర్యములను
షష్ఠిహీనముగాను సంఖ్యకు నొనఁగూర్చి
పై బంతులకునెల్ల భరతవేత్త
లంత్యముపాంత్యతుర్యములుషష్ఠాధర
స్థానంబుతోఁ జేర్చి సంఖ్యఁజేసి
పాలి నధఃపంక్తిలోఁ బొసఁగిన లెక్కలు
ప్లుతహీనములటంచు బుద్ధినెఱిఁగి

గీ॥ యుపరిపంక్తుల లెక్కలు నొకటిరెండు
మొదలు నేకోత్తరంబుగా మొనయు లెక్క
లను గుణింపుదురు ప్లుత తాళములటంచు
శ్రీకరకలాప శ్రీసదాశివమహీప. 46

సీ॥ లఘుగురుప్లుతమేరులసమమహత్తుల
దండిసుండినయొంట్లు దనరుసర్వ
లఘుగురుప్లుతయుక్తలలితతాళములంచు
సెంచుచో రామలింగేంద్రపుత్ర
యామేరువులయందు నమరిన విషమకో
ష్ఠమహత్తుల సరసమరులెక్క
లెల్ల నేకోత్తరవృద్ధిగా మీరిన
లెక్కలతోఁగూర్చి లెక్కసేయు

ఆ॥వె॥ తాళచయములనుచుఁ దమరెంచి చతురశ్ర
లఘుగురుప్లుతోపలలితయంత్ర
ఫలములిటులు నటులు పరిపాటిదెలుపఁగ
వలయు శ్రీసదాశివక్షితీంద్ర. 47

కం॥ ఈమాడ్కి విప్రజాతిమ
హామేరువలయచతుష్టయనిరూపణముక్
నేమంబునఁ జేసితి ను
ద్దామగుణాధార శ్రీసదాశివధీరా. 48

కం॥ భూనాథజాతి మొదలుగ
నానాలుగుజాతులందు నమరించెద నే
పూనిక సమస్తమేరు
స్థానకలక్షణము శ్రీసదాశివభూపా. 49

వ॥ ఇట్లు నిరూపణీయంబులైన యీనాల్గుజాతుల యంత్రంబులలోనఁ ద్ర్యశ్రాదియంత్రంబులు మొదటవివరించుచోట గ్రమంబుగా నన్నుదుతాదియంత్రలక్షణంబుల నిరూపించుచు మొదట నా యంత్రంబులన్నిటికిని వరుసగా గృహనిర్మాణక్రమంబులును దాళ సంఖ్యాసందర్భలక్షణంబులును నేర్పున నేర్పరించెద నాకర్ణింపుము.

ఆ॥వె॥ ద్రుతము మొదలుగాఁగఁ జతురశ్రజాతీయ
యంత్రమునకుఁ గల్గునంగపంక్తు
లట్లనుద్రుతాదికాంగపంక్తులితర
యంత్రములు సదాశివావనీంద్ర. 50

ఉత్సాహ॥ రాజముఖ్య చతురుదారరమ్యజాతులందు వి
భ్రాజి శ్రీసదాశివేంద్ర భవ్యమధురసుకవితా
భోజ మొదటియింట ద్విపదముఖ్యలిఖించి ముందరిం
డ్లోజనొకటికొకటి వ్రాయనొప్పు మొదటిమేరువన్. 51

కం॥ విశదానుద్రుతమేరువు
వశమునవిలసిల్లు క్రిందివరుసకుసంత్య
ప్రశమము షష్ఠార్కాష్టా
దశమముపాంత్యమొనరును సదాశివనృపతీ. 52

కం॥ అరయనను ద్రుతమేరూ
పరిపంక్తికధోంత్యగృహము పాంత్యషడర్కా
వరపర్వంబులుఁ గూర్పుట
ధరమెచ్చినదారి శ్రీసదాశివశౌరీ. 53

కం॥ చతురశ్రద్రుతయంత్రము
వితతము నృపముఖవిజాతివితతసమస్త
ద్రుతయంత్రంబులవ్రాయుము
చతురతను సదాశివేంద్ర సద్గుణసాంద్రా. 54

కం॥ ద్రుతయంత్రాధఃపంక్తి
నతుకునుపాంత్యంబువిడిచి యంత్యషడర్కా
స్తుతపర్వసంఖ్యలన్నియుఁ
దతకీర్తికలాప శ్రీసదాశివభూపా 55

కం|| ద్రుతమేరూపరిపంక్తుల
కతికింపు షడర్కపర్వకాంత్యోపాంత్యాం
చితగేహోదరములు సం
తతదానవిహార శ్రీసదాశివధీరా. 56

కం|| ఆరయ మొదటిం డ్లైదును
నారూరుగ ముందరిండ్లు నమరంగ వ్రాయన్
మీరును లఘుమేరువు వి
ద్యారమణాప్రవీణమతి సదాశివనృపతీ. 57

ఉ|| ఆఱవదిక్కు దక్క మరియంత్యముపాంత్యము భానుపర్వముల్
కూరిచి క్రిందిబంతికి లఘుస్ఫుటమేరున మీఁదిబంతికై
యాఱవచోటి క్రిందికడనంటిన లెక్క యుపాంత్యమంత్యమిం
పారగ భానుపర్వములు పర్విన మేలు సదాశివాగ్రణీ. 58

కం|| గురుమేరులేఖనక్రమ
మరుదుగఁ దెల్పెద సదాశివాగ్రణి వినుమా
హారి పదునొకండు మొదటిం
డ్లీరవుగఁ బండ్రెండు మీఁదిటిండ్లు వెలయున్. 59

కం|| గురుయంత్రాధఃపంక్తికిఁ
బొరి నంత్యోపాంత్యషష్ఠములు పర్వంబుల్
సరిగాఁగూర్చుము ద్వాదశ
తరసంఖ్య వెడల్చి శ్రీసదాశివశౌరీ. 60

కం|| గురుయంత్రంబును మీఁదిటి
వరుసలకంత్యమునుపాంత్యవరషష్ఠంబుల్
మరిగూర్చవలయుఁ (1) గర్కా
ధరగేహముఁబర్వమును సదాశివభూపా. 61

(1) ఇచ్చట "నర్కాధరగేహ"మని యుండనోపు.

కం॥ పదునేడు మొదటిగృహములు
పదునెనిమిదిముందరిండ్లు బాగుగ వ్రాయన్
జదురగు ప్లుతయంత్రము సౌ
ఖ్యదనుగుణా శ్రీసదాశివావనీరమణా. 62

శా॥ అంత్యోపాంత్యషడర్కములఁ గొనుచు నాయష్టాదశంబాడ్చిన
త్త్యాంత్యంబాశుగఁ గ్రిందిపంక్తిఁ బొసంగన్మీఁదిటిశ్రేణి కా
యంత్యోపాంత్యషడర్కయుక్తముగ నాయష్టాదశార్ధోం
కమున్
దాంత్యన్వీత సదాశివేంద్ర ప్లుతయంత్రానన్ ఘటింపందగున్

వ॥ మరియు మిశ్రాదిజాతీయయంత్రంబుల నిరూపించెద. అందు ద్రుతానుద్రుతయంత్రలేఖనక్రమంబులు తత్ప్రధానంబులైన చతురశ్రత్ర్యశ్రజాతియంత్రవివరణావసరంబులయందు సర్వజాతి సమానంబులుగా మున్నేర్పరచుటం జేసి తల్లక్షణంబులిచ్చట మగుడ నేర్పరచినఁజర్వితచర్వణప్రాయంబై పిష్టపేషణన్యాయంబై యప్రయోజనంబై యుండునటుగావున మిశ్రాదిజాతీయంబులైన లఘ్వాదియంత్రంబులకుమాత్రంబే గృహలేఖనక్రమంబుల ముందర వరుసఁగా వివరించి పిమ్మట నన్నిటికి సంఖ్యాక్రమంబుల నిరూపించి వెండియుఁ ద్వ్యశ్రాదిజాతీయసకలయంత్రంబులకు ఫలక్రమంబు లొక్కసారి నిరూపించెద నవధరింపుము.

కం॥ ఆఱవ్యో మొదటిగేహము
లాఱొకటియు ముందరిండ్లు నామిశ్రమునం
దాహూఢభోగవిజితబ
లారాతి సదాశివేంద్ర లఘుమేరునకున్ 64

కం॥ పదుమూఁడు మొదటిగృహములు
పదునాల్గుముందరిండ్లు పొల్పడ వ్రాయన్

సదయ సదాశివభూపా
కుదురగు నామిశ్రజాతిగురుయంత్రంబై. 65

కం॥ మొదటిండ్లిరువది ముందరి
పదములు నిరువదియునొకటి పరఁగ లిఖించన్
జదురొప్పును ప్లుతయంత్రము
సదాశివమహీంద్ర మిశ్రజాతీయంబై. 66

కం॥ ముందరిగేహములేనును
బొందుగ లిఖియించి నాల్గు మొదటిగృహంబుల్
చెందించుము లఘుమేరువు
నందు సదాశివనృపాల యాఖండమునన్ 67

కం॥ తొమ్మిది మొదటిగృహంబుల
నిమ్ముల లిఖియించి ముందరిండ్లను పదియు
న్క్రమ్మఁగ వ్రాసిన యం
త్రమ్మే ఖండంబునన్ సదాశివ యొప్పున్ 68

కం॥ ఖండప్లుతయంత్రమ్మున
కిండులు పదునాల్గు ముందరిండ్లుపదేనున్
నిండ లిఖించుము గర్వో
ద్దండాహితహరణ శ్రీసదాశివరమణా. 69

సీ॥ మొదటియిమ్ములెనిమిది ముందరిగృహములు
తొమ్మిదియు లఘుయంత్రమ్మునకును,
మొదటిండ్లు పదునేడు ముందరిండులు పదు
నెనిమిది గురుమేరువునకుఁ దవరు
నిరువదియారును నిరువదియేడును
నాంద్యంతపుల ప్లుతయంత్రమునకు
గృహములు వెలయు సంకీర్ణజాతిని యంచు
భరతవిద్యాధికప్రతతి పల్కు

గీ॥ నార్యనుతశీల నిఖిలవిద్యావిశాల
శాలిగుణజాల సుమబాణసదృశలీల
శైవమతలోల భూరివిస్ఫారఫాల
(1) దివిజసమలీల శ్రీసదాశివనృపాల. 70

వ॥ సంఖ్యాలక్షణంబెట్టిదనిన —

సీ॥ అంత్యంబు విడిచి యుపాంత్యమునీంద్రమూ
ర్ఛనలఁ గూర్చుము మిశ్రజాతియందు
నాయనుద్రుతమేరువందుఁ గ్రిందిటిబంతి
కవలపై బంతుల నంత్యమునకు
నధరగృహంబు నుపాంత్యమునీంద్రమూ
ర్ఛనలతికింపుమా జాతియందె
ద్రుతయంత్రమునఁ గ్రింది వితతంబుబంతికు
పాంత్యంబు విడిచి యంత్యంబుతోడ
గీ॥ వరమునీంద్రమూర్ఛనలను వరుసఁ గూర్చి
యవలపై బంతులకు నుపాంత్యాధరంబు
నంత్యము మునీంద్రమూర్ఛనలతకవలయు
శ్రీ (2) కరవిహార శ్రీసదాశివసుధీర. 71

సీ॥ అంత్యముపాంత్యంబు సమరేంద్రమూర్ఛన
లతికించి మునులను నవలఁ ద్రోసి
లఘుయంత్రమునఁ గ్రిందిలాలితవంక్తికి
నటమీఁదిబంతుల కమ్మునీంద్రు
నధరగేహంబును నంత్యంబుపాంత్యంబు
నింద్రమూర్ఛనముల నెనయఁ జేసి

(1) మాతృకలోని యీగీతిపాదమిట్లున్నది "కలిదివిజసా శ్రీసదాశివనృపాలా
(2) మాతృకలో గీపాద మీవిధముగానున్నది " శ్రీ కదళీహారశ్రీసదాశివధీరా"

గురుయంత్రమునఁ గ్రింది పరపంక్తికిం ద్రునిఁ
బుచ్చియంత్యోపాంత్యములను మూర్ఛ

గీ॥ నంబునొనఁ గూర్చి పై బంతికింబలారి
యడుగులెక్కయు నంత్యముపాంత్యమునులు
మూర్ఛనముఁ గూర్పఁదగు మిశ్రమునఁ దలంప
సవితకవిజాల శ్రీసదాశివనృపాల. 72

చం॥ అమరగ మిశ్రజాతిని ప్లుతాన్వితయంత్రముక్రిందిపంక్తికం
త్యమును నుపాత్యముఁ మునిసురాధిపులకొ ఘటియించియుం
జనిం
చి మొదలు మూర్ఛనంబుపరిశీమకుఁ గూర్చుము మూర్ఛ
నాధరాం
త్యములునుపాంత్యముఁ మునివరామరనాథుల శ్రీసదాశివా

చం॥ ఒనరఁగ ఖండజాతిని యనుద్రుతమేరువునందుఁ గ్రింది బం
తినతుకనంత్యముఁ విడువనేర్చియుపాంత్య శరావతారముల్
ఘనతిథియుక్త మిట్లుపరికల్పితసీమకధోంత్యమందిరం
బెనయ నుపాంత్యముఁ దగుపదేను పదేను సదాశివాగ్రణీ. 74

మ॥ అతికించఁదగుఁ గ్రిందిబంతికి నుపాంత్యంబూడ్చి యత్యాంకసం
యుతేపమానట్లు శరవతారతిథులార్యుల్ మెచ్చఁ బై బంతికిఁ
జతగా నంత్యశరవతారతిథులుంచంగా నుపాంత్యాధరం
బతుకుఁ దానె సదాశివేంద్ర తుదయంత్రస్థానికిఁ యుక్తమై.

సీ॥ పొసఁగ నంత్యోపాంత్యములు నవతారతి
థులుఁ గూర్చి శరసంఖ్యఁ దొలఁగఁ జేసి
లఘుమేరునకుఁ గ్రిందిలసమానపంక్తికి
నటమీఁది బంతుల కనువుపఱుపు
మంత్యంబుపాత్యంబు నటశరాధస్థాన

మవతారతిథులు ఖండాఖ్యజాతి
గురుగోపురముక్రిందిగీకొన్న బంతుల
నవతారసంఖ్యలునాయెఁగనుక

గీ॥ నంత్యమునుపాంత్యము నైదునటపదేనుఁ
గూర్చఁదగు నంతపై బంతిఁ జేర్చవలయు
నంత్యము నుపాంత్యము దశమాధరఁబు
నైదునుపదేనును శ్రీసదాశివేంద్ర. 76

మ॥ పదియేనంటగరాదుగానికడియింపన్ బోల్పనంత్యంబుపాం
త్యదశస్థానశిలీముఖంబులను గ్రిందంగల్గుకోష్ఠానకిం
పొదవంగాఁబ్లుతగోపురోపరికి నంత్యోపాంత్యపంచాంకపం
చదశాధోకంములన్ సదాశివమహీశాయాదశస్థానమున్.77

సీ॥ అంత్యమంటకయుపాంత్యవిరించి పర్వాభ
ములుఁగూర్చి క్రిందటిమ్ములకునెల్ల
సంకరానుద్రుతచారుమేరువునందుఁ
బై బంతులకధోంత్య భాసురమగు
నెంచియుపాంత్యవిరించిపర్వాభముల
నతికి యంతటద్రుతయంత్రమునకుఁ
గ్రిందిండ్ల నంతపిరించిపర్వాభములు
కదియ నుపాంత్యంబుఁగడకుద్రొబ్బి

గీ॥ యంత్యసంఖ్యయు మఱియుపాంత్యాధరంబుఁ
బోలఁగ విరించిపర్వాభములు ఘటించి
పరఁగఁబై బంతులిట్లు నేర్పరచవలయు
సింధుగంభీర శ్రీసదాశివవజీర. 78

సీ॥ లఘుమేరునకుఁ గ్రిందలలిమీరుపంక్తికి
నంత్యముపాంత్యంబు నమరఁగూర్చి

విడిచి విరించిని వెలయించి పర్వభం
బులనంతమీఁది పంక్తులకు నెల్ల
నంత్యముపాంత్యంబు నటవిరించికిఁ గ్రింది
సంఖ్యయు పర్వభసంఖ్యలుంచి
యంతట గురుమేరు నధరపంక్తికిఁ బర్వ
మఱఁచి యంత్యముపాంత్యమావిరించి
భముల నొనఁగూర్చిపై బంతిపట్లకంత్య
సంఖ్యయు నుపాంత్యము విరించిసంఖ్యకమరి
పర్వకాధరభముల జార్పంగవలయు
జితవిమతజాల శ్రీసదాశివనృపాల. 79

శా॥ సంకీర్ణప్లుతగోపురాధరసమంచద్వీథికింగూర్చుమం
త్యాంకోపాంత్యవిరించి పర్వములుడయ్యం జేసియాభాంకమా
పాంకింగూర్చుమీఁదిబంతులకునింపుల్ గుల్లనాధోంకమం
త్యాంకోపాంత్యములన్ సదాశివమహీంద్రా బహ్మపర్వం
బులన్. 80

కం॥ భూవరముఖజాతులయెడ
భావించిన యంత్రములకు ఫలవిధమింతే
భావుకముగఁదెల్పెద స
ద్భావంబున వినుము శ్రీసదాశివధీరా. 81

వ॥ అందు నొక్కవిశేషంబుగలదు. త్ర్యస్రాదిజాతీయయం
త్రంబులన్నిటిలోన సర్వజాతీయానుద్రుతయంత్రంబులకు ఫలవిధం
బొక్కవిధంబై యుండు. తత్సకలజాతీయంబులైన ద్రుతలఘ్వాదియం
త్రంబుల నేర్పరించి యెఱింగించెద నాకర్ణింపుము.

సీ॥ అయనుద్రుతమేరులందుఁ గ్రిందిటిబంతి
నున్న సున్నలయిండ్లనుద్రుతంబు
గలతాళములెగాని గలుగనితాళముల్

లేవని లిఖియించి లెక్కలున్న
యిండ్లను ద్రుతముతో హీనంబులని చెప్పి
పై బంతినున్నల పట్టులెల్ల
నొక్కటాదిగను నేకోత్తరవృద్ధినం
ఖ్యలనున్న సుద్రుతల్ గల్గుతాళ
గీ॥ ములుఘటించవనియు లెక్కలోలయనిమ్మ
యిట్లు తెల్పుమేకోత్తరవృద్ధిసంఖ్య
తగలనన్ని యనుద్రుత తాళములని
త్ర్యశ్రముఖజాతులందు సదాశివేంద్ర. 82

వ॥ ద్రుతలఘ్వాదినిఖిలయంత్ర ఫలలక్షణం బెట్టిదనిన—

సీ॥ ద్రుతలఘువరగురుప్లుతయంత్రములక్రింద
నలువొందుబంతిలెక్కలుగణించు
కొని ద్రుతలఘుహీనగురువరప్లుతహీన
తాళంబులని పల్కు ధర్మమఱయఁ
బై బంతియిండ్లలోపలనున్న లెక్కలు
ద్రుతలఘుయుక్త తాళతతులనియు
వరగురుప్లుతయుక్తవర తాళములటంచు
నొకటియాద్యముగ నేకోత్తరంబుఁ
గీ॥ గలిగివర్ధిల్లు లెక్కలుఁగలియఁ బెనచి
యెంచి యిన్నిన్నియని యేర్పరింపవలయుఁ
ద్ర్యశ్రముఖజాతియంత్రముల్ తనరఁజూచి
యవితకవిజాల శ్రీసదాశివనృపాల. 83

వ॥ మఱియు నీయనుద్రుతాదిచతుర్జాతియంత్రంబులు రెండు విధంబులై యొప్పు నదియును నేర్పరింతు. సమకోష్ఠవిషమకోష్ఠ మహత్వనిదానంబుల డాసియుండు సంఖ్యలకు ఫలవిధం బెఱఁగించెద నాకర్ణింపుము

మ॥ సమకోష్ఠంబుమహాత్తుదగ్గరను నిచ్చల్ నిల్చుసంఖ్యాళి ని
త్యమునర్వ్యద్రుతలంచు ముక్ బలుకనాయ్యాత్ర్యశ్రజాత్యాశ్రయం
త్రములందీవిధిఁ జెల్లునట్లు పెనఁగొన్నక్ శశికోష్ఠంబులక్
క్రమసంఖ్యక్ గొని శ్రీసదాశివమహీంద్రా తెల్పుమా సం
ఖ్యలక్ 84

వ॥ ఇట్లు తాళదశప్రాణంబులనిరూపించి మఱియు నేతద్దశప్రాణయుక్తంబులైన తాళంబులు జాతిభేదంబులవలన ననంతభేదంబులం గల్గియుండు, అందు మార్గదర్శనార్థంబుగాఁ గొన్ని తాళలక్షణంబు లెఱిఁగించెదనది యెట్టిదనిన. పంచతాళంబులనియును సప్తతాళంబులనియును సతతశైలూషప్రయుక్తతౌర్యత్రికవ్యవహారసిద్ధంబులై యుండు. అందుఁ బంచతాళనిరూపణంబు మొదటఁగావించి పిమ్మట సప్తతాళనిరూపణంబుఁగావించెద. ఆపంచతాళంబులన్నది చచ్చత్పుటంబనియును, చాచపుటంబనియును, షట్పితాపుత్రకంబనియును (1) సంపద్వేష్టంబనియును, ఉద్ఘట్టంబనియు నైదు తెఱంగులై పరమేశ్వరపంచముఖంబులవలన నుదయించి తనరుచుండు. తల్లక్షణంబుఁ గ్రమంబుగ నిరూపించెద నవధరింపుము.

సీ॥ లలిగురువులు రెండు లఘువును బ్లుతమును
జతఁగూర్పనదియ చచ్చత్పుటంబు
నిరుచక్కియలనుండు గురువులనడుమను
సల్లఘుయుగ్మము చాచపుటము
ప్లుతలఘుగురుయుగ్మయుతలఘుప్లుతములు
పూనిన షట్పితాపుత్రకంబు
మగణపార్శ్వములందు మరిప్లుతంబులు రెండు
తనరు సంపద్వేష్టతాళమునకుఁ

గీ॥ గలిగియుండును మగణముద్ఘట్టమునకు
నిత్యతాళంబులైదును నింపుమిగులు

(1) సంపద్వేష్టాకమనియుండెఁదగు

కొలవిధమున నీవంచతాళములకుఁ
బంచజాతులయందు నేర్పాటు తెలియ
వలయునయ్య సదాశివసుమతీశ. 85

వ॥ మఱియు సప్తతాళంబులెట్టివనిన.

కం॥ ధ్రువమును మఠ్యము రూపక
మవలను ఝుంపాత్రిపుటములట తాళమ్ముల్
భువి నేకతాళమని నే
డవు తాళమ్ములు సదాశివావనీనాథా. 86

వ॥ తల్లక్షణంబెట్టిదనిన.

సీ॥ లఘుగురుద్రుతములు లలితధ్రువంబయ్యె
మరిలఘుద్రుతలఘుల్ మఠ్యమయ్యె
ద్రుతమునులఘువును రూపకంబగునని
ద్రుతమును (1) ద్రుతలఘువమరఝుంప
ద్రుతములుమూఁడును ద్రుతమొక్కటియుఁగూడఁ
ద్రిపుటతాళంబనఁ దేజరిల్లు
నాంద్యంతలఘుమధ్యమానీతద్రుతయుగ్మ
మటతాళమేకద్రుతాన్వితంబు
ఆ॥వె॥ నేకతాళమయ్యెనిందు ఝుంపత్రిపు
టములు విప్రజాతినమరక తది
తరకులములనుండుఁదజ్ఞాన మగుఁదాళ
భేదమున సదాశివామతారి. 87

ఆ॥వె॥ ఇతరరూపకాదిహితతాళపంచక
మెంచవచ్చుజాతిపంచకమున

1 "ద్రుతమనుద్రుతలఘువమరఝుంప" యని పాఠముండవోవు,

హానిభేదమరయవలయును దత్కాల
భేదమున సదాశివామతారి. 88

కం॥ ఝంపాత్రిపుటలనుద్రుత
సంపన్నములగుటఁ జేసి చతురశ్రమునన్
రంపిల్లవధితధీనత
నింపూనగ శ్రీసదాశివేంద్రప్రవరా. 89

వ॥ ఇట్లునిరూపితంబైన చచ్చత్పుటాది పంచతాళంబులును, ధ్రువాదిసప్తతాళంబులునుగూడనన్నియు జాతిభేదంబులవలనఁ జేసి యష్టపంచాశద్భేదంబులఁ బ్రవర్తిల్లు. అది యెట్లన్నఁ జచ్చత్పుటాదులైదును నైదుజాతులందునుఁ గలుగుటఁ జేసి యొక్కొక్కజాతి కైదైదుభేదంబులుగావున నైదైదు లిరువదియైదుభేదంబులయ్యె. మఱియు సప్తతాళంబులోన ఝంపాత్రిపుటతాళంబులు విప్రజాతి యందు సంభవించి త్ర్యశ్రాదిజాతులు నాల్గింటను సంభవించుటవలన నాల్గురెండ్లెనిమిదిభేదంబులయ్యె. కడమధ్రువాదితాళంబులైదును బంచజాతులయందును గలిగియుండుటఁ జేసి యైదైదు లిరువదియైదు విధంబులై వర్తిల్లె. ఇవియును ఝంపాత్రిపుటభేదంబు లెనిమిదియును గూడ ముప్పదిమూఁడుభేదంబులయ్యె. ఈ సప్తతాళవిధంబులు ముప్పదిమూఁడును నాపంచతాళభేదంబు లిరువదియైదునుఁ గూర్చి లెక్కించిన నెన్నియుఁగూడ నేబదియెనిమిది భేదంబులయ్యె. ఏతల్లక్షణంబులును దత్తజ్జాత్యక్షరకాలభేదంబును వేర్వేర బుద్ధిమంతులు తెలియవలయు. ఇట్లుతౌర్యత్రికవ్యవహారయోగ్యంబులై సర్వప్రసిద్ధంబులైన తాళంబులఁగొన్ని యెఱింగించితి. అదియునుఁ గాక తాళదశప్రాణనిరూపణంబే యీకావ్యంబునకుఁ బ్రయోజనంబు గావున నితరతాళభేదంబులకుఁ దల్లక్షణనిరూపణంబొనఁగూర్చిన గ్రంథవిస్తరంబౌననియును నిష్ప్రయోజనంబనియునుఁదలఁచి ప్రతిజ్ఞానుసారంబుగా మొదటఁ దాళదశప్రాణనిరూపణంబుఁ గావించి మార్గప్రదర్శనార్థంబుగాఁ గొన్నిప్రసిద్ధతాళంబులకు లక్షణంబుల

వివరించితిఁ గావున మఱియుఁ బ్రసిద్ధాప్రసిద్ధవ్యవహారాస్పదంబులైన సింహనందనాదితాళాంతరంబుల నేకంబులు కలవు తల్లక్షణంబులును దత్తజ్జాతీయతాభేదంబులును దత్ప్రతిపాదనగ్రంథాంతరభాషావిశేషంబులవలనఁ దెలిసి తౌర్యత్రికవ్యవహారంబుఁ గావించు నెడ నట్టితాళంబుఁ బట్టి వ్యవహరించిన నట్టితాళంబునందుఁ దద్దశప్రాణంబులు గలుగ నిరూపించి తల్లక్ష్యంబునఁ జూచి చెప్పి వ్యవహరించుచు సభారంజనంబుఁ జేయు ధీరోత్తములు మహానటసన్నిభులైన మహానటులని నిర్విరోధంబుగా శపథంబుఁ గావించ సమర్థంబగు నది నిజంబు.
ఈ విజ్ఞాపనంబు మీ దివ్యచిత్తంబున దృఢంబుగా నవధరింపుఁడు.

చం॥ హరిహరిసామ్యభాసురకృపాతిశయాద్భుతధర్మవిక్రమా
హరిహరిసన్నిభాయతమహామహభాస్వరభోగవైభవా
హరిహరిత్వసత్త్వపరిహాసి విభాసిమహాబలోజ్జ్వలా
హరిహరితుర్విరోధితులితాధికదీధితి తథ్యవాఙ్నిధీ. 90

కం॥ మహితాగమప్రచోదిత
విహితప్రథితాత్మ ధర్మవితతాచరణా
పహృతమలీమసతాంచ
ద్దహరోంభోజాతవిహితధరణిశతాంగా 91

తోదకం॥ అర్జునరోచిరథాపహృదిప్రే
ఘార్జునదానమహావిభవప్రా
ప్తార్జునకీర్తిమహాస్ఫురణాచ్ఛా
ఛార్జునతాతదిగావిదిగంతా 92

గద్యము॥ ఇది శ్రీమద్రామభద్రభద్రాయతకరుణాకటాక్షవీక్షణా
తిశయసంలబ్ధసారస్వతవిచిత్ర పోలూరి రోబయామా
త్యపుత్ర సకలసజ్జనవిధేయ గోవిందనామధే
యప్రణీతంబైన తాళదశప్రాణప్రదీ
పికయను మహాభరతకావ్యల
క్షణంబునందు ద్వితీయా
శ్వాసము
సంపూర్ణము

తప్పొప్పుల పట్టిక

పుట	పంక్తి	తప్పు	ఒప్పు
2	12	మెఱుగంగ	మెఱుఁగంగ
,,	19	దాఁల్చి	దాల్చి
,,	21	బంధురాంధ్ర బాషా	బంధురాంధ్రభాషా
,,	26	ప్రభగాంచె	ప్రభఁగాంచె
3	10	భొగభాగ్య	భోగభాగ్య
5	10	గలుఁగఁ	గలుగఁ
,,	18	సాహాయ్యంబొనరిరప	సాహాయ్యంబొనరింప
,,	23	సత్కారంబులఁజేత	సత్కారంబులచేత
7	5	మహేశర	మహేశ్వర
,,	16	రాగభేదంబులంజేత	రాగభేదంబులచేత
,,	17	శోబిల్లు	శోభిల్లు
,,	20	వర్తిల్లుసని	వర్తిల్లునని
8	14	లోకసిద్థంబు	లోకసిద్ధంబు
,,	16	నిశ్చయముఁగాఁగ	నిశ్చయముగాఁగ
,,	21	సస్వర్థనామ	నన్వర్థనామ
9	9	సంయోగ	సంయోగ
,,	18	స్పృత్తగీత	నృత్తగీత
10	20	లేఁక	లేక
11	19	నూరు	నూఱు
12	6	లఘవు	లఘువు
13	2	దిటుఁదెల్పెద	ఇటుదెల్పెద
,,	15	తరములనగు	తరములనఁగ
,,	20	దగ్గఱనారు	దగ్గఱయాఱు
15	3	ఒక్కటియొదట	ఒక్కటిమొదట

ఫుట	పంక్తి	తప్పు	ఒప్పు.
,,	10	నదాశివేంద్ర	సదాశివేంద్ర
,,	14	సశబ్దవిలానము	సశబ్దవిలాసము
,,	16	నిష్క మ	నిష్క్రమ
,,	20	సర్పణి	సర్పిణి
,,	25	లాసతిత్తురు	లాసతిత్తురు
16	5	వ్రేళ్లెల్ల	వ్రేళ్లెల్ల
,,	13	నద్గానపరులు	సద్గానపరులు
,,	20	దకారించినను	(1)దకారించినను
17	2	పఱఁగ	పరఁగ
18	2	ప్లుతములసంగసంగముల్	ప్లుతములనంగనంగముల్
20	22	ద్రీర్ఘ	దీర్ఘ
21	12	త్య్రశ్రంబులు	త్ర్యశ్రంబులు
22	4	పెద్ధలు	పెద్దలు
24	14	తాళయధాక్షర	తాళయథాక్షర
,,	16	తనయధాక్షర	తనయథాక్షర
,,	21	యధాక్షర	యథాక్షర
25	17	పదముములుంచి	పదములుంచి
29	19	అశాంత్య	ఆశాంత్య
30	8	దావి	దాని
33	23	యుండు	యుండు
35	17	మహాత్త్మకేయ	మహాత్త్మకేయఁ
39	5	ప్రస్తాదంబు	ప్రస్తారంబు
41	3	నిట్టియగంబు	నిట్టియంగంబు
43	22	గ్రని	గని
44	2	మాత్రకు	మాత్రల

తాళదశప్రాణప్రదీపిక

—:అకారాదిపద్యానుక్రమణిక.—